News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :23 | ఖమ్మం | గురువారం, మార్చి 13, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# జడ్జి సమక్షంలో కన్నీటి పర్యంతమైన పోసాని!

- అనుచిత వ్యాఖ్యల కేసులో పోసానిని జడ్జి ఎదుట హాజరుపరిచిన పోలీసులు
- వ్యక్తిగత కోపంతో తనపై ఫిర్యాదు చేశారన్న పోసాని
- 70 ఏళ్ల వయసులో ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన



సినీ నటుడు పోసాని కృష్ణమురళిని చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల కేసులో పోలీసులు కర్నూలు నుంచి గుంటూరుకు తీసుకువచ్చారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం

వివరాలు 2లో..

# ఏప్రిల్‌లో గ్రాండ్‌గా 'గద్దర్' అవార్డులు..

## దిల్ రాజు కీలక వ్యాఖ్యలు



వివరాలు 2లో..

- 2014 నుండి 2023 వరకు ఏడాదికో సినిమా చొప్పున అవార్డులు ప్రకటిస్తామని వెల్లడి
- ఏప్రిల్‌లో అంగరంగా వైభవంగా అవార్డుల వేడుక నిర్వహిస్తామన్న దిల్ రాజు
- గద్దర్ అవార్డుల విధివిధానాలు ఖరారయ్యాయన్న దిల్ రాజు



సమృద్ధి, సమానత్వం, పురోగతిలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా నిలుస్తోందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ తెలిపారు. సామాజికన్యాయంతో వినూత్నంగా అపరిమిత అవకాశాల దిశగా ప్రయాణం వేగవంతంగా సాగుతోందని అభివర్ణించారు. ప్రజలే కేంద్రంగా పాలన సాగుతోందన్నారు. ఇందుకు ధైర్యవంతమైన సంస్కరణలు, నిర్ణయాత్మక నాయకత్వం వెన్నుదన్నుగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్ర కొత్త బడ్జెట్ పురోగతికి మార్గనిర్దేశం చేస్తుందని భరోసా ఇచ్చారు. బుధవారం తెలంగాణ 2025-26 బడ్జెట్ సమావేశాల మొదటి రోజున ఆయన ఉభయసభల సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు.

# తెలంగాణకు అన్నదాతలే ఆత్మ

## రైతుల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యం

## మహాలక్ష్మీ స్కీమ్ గేమ్ చేంజర్‌లో గవర్నర్..

- వరి సాగులో మన రాష్ట్రమే టాప్
- రైతుల కోసం ప్రత్యేకంగా కమిషన్
- రూ. 25 వేల కోట్లతో రైతు రుణమాఫీ
- మహాలక్ష్మి స్కీం గేమ్ చేంజర్
- స్కిల్ వర్సిటీతో యువత నైపుణ్యం పెంచుతున్నం
- అసెంబ్లీలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

వివరాలు 2లో..



# అబద్ధాల ప్రాతిపదికన రాష్ట్రాన్ని నడపను

- ఆర్థిక క్యాన్సర్‌ను ఎన్నాళ్లు దాచిపెట్టాలి?
- కేసీఆర్ రాష్ట్రానికి అప్పులు, తప్పులు ఇచ్చి వెళ్లారు
- నిజం చెబుతుంటే 'రాష్ట్రం పరువు తీస్తున్నావు... దిగిపో' అంటున్నారు
- ఫ్యామిలీ ప్యాకేజీలా అసత్యాలను ప్రచారం చేస్తున్నారు
- అధ్యాపకుల నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి




"కేసీఆర్ రాష్ట్రానికి ఆర్థిక క్యాన్సర్‌ను ఇచ్చి వెళ్లారు. అది రోజురోజుకూ ముదురుతుంటే సిక్స్ ప్యాక్ ఉందని, కండలున్నాయని ఎన్నాళ్లు అబద్ధాలు చెప్పాలి? నేను ఉన్నది ఉన్నట్లు చెబుతుంటే 'రాష్ట్రం పరువు తీస్తున్నావు. రాష్ట్రం దివాలా తీసిందని ప్రచారం చేస్తున్నావు. వెంటనే దిగిపో' అంటున్నారు. ఎందుకంత అసహనం? వారి ఫామ్‌హౌస్ ఏమైనా లాక్కున్నానా? ప్రజలే ఆయన్ని కిందకి గుంజేసి... నాకు అధికారాన్ని ఇచ్చారు. పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన ఆయన నన్ను అప్పుడే దిగిపోవాలని ఎలా అంటారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అబద్ధాల ప్రాతిపదికన తాను రాష్ట్రాన్ని నడపబోనని, వాస్తవాలను చెప్పి తెలంగాణను ప్రగతిపథంలోకి నడిపించడానికి కృషి చేస్తానని స్పష్టంచేశారు. నూతనంగా ఎంపికైన 1,292 ప్రభుత్వ జూనియర్ అధ్యాపకులకు, 240 మంది పాలిటెక్నిక్ అధ్యాపకులకు బుధవారం రవీంద్రభారతిలో నియామకపత్రాలను

వివరాలు 2లో..

# ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా

## వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగన్

- కన్నుమూసి తెరిచేలోగా ఏడాది గడిచిపోయిందన్న జగన్
- ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని వ్యాఖ్య
- ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందన్న జగన్



కన్నుమూసి తెరిచేలోగా ఏడాది సమయం గడిచిపోయిందని... మరో మూడు, నాలుగేళ్లు గడిస్తే మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆ పార్టీ అధినేత జగన్ అన్నారు. ప్రతిపక్షంలో కూర్చోవడం వైసీపీకి కొత్తకాదని... గతంలో పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నామని తెలిపారు. వైసీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జెండాను జగన్ ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల కష్టాల నుంచి పుట్టిన పార్టీ వైసీపీ అని జగన్ అన్నారు. వైసీపీ ఆవిర్భవించి 15 ఏళ్లు అవుతోందని తెలిపారు.

వివరాలు 2లో..

# ఒక్క ప్రభుత్వ పాఠశాలనూ మూసేయం



- ఉపాధ్యాయులపై గత ప్రభుత్వం పెట్టిన కేసులు తీసేస్తాం
- ఏప్రిల్ 24 తర్వాత ఫీజు రీయింబర్స్‌మెంట్
- విద్యారంగంలో సంస్కరణలపై లఘుచర్చలో మంత్రి లోకేశ్ వెల్లడి

ఒక్క ప్రభుత్వ పాఠశాలనూ మూసేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి లోకేశ్ స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని ఏప్రిల్ 24 తర్వాత కళాశాలల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. వైకాపా హయాంలో ఉపాధ్యాయులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఉపసంహరిస్తుందని ప్రకటించారు. విద్యారంగ సంస్కరణలపై మండలిలో నిర్వహించిన లఘుచర్చలో ఆయన మాట్లాడారు. 'గత ఐదేళ్లలో 12 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. దీనికి కారణం గత ప్రభుత్వం తెచ్చిన జీఓ-117. పదిమంది పిల్లల కంటే తక్కువ ఉన్న పాఠశాలలు తెదేపా హయాంలో 1,215 ఉంటే.. జీఓ-117 వల్ల ఆ సంఖ్య 5,500కు చేరింది. 20 మంది కంటే తక్కువ

వివరాలు 2లో..

# ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్



- బీఏసీ సమావేశంలో నిర్ణయం
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలు

వివరాలు 2లో..

# మే నెల నుంచి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు

- ప్రతి ఇంటికి సంక్షేమం అమలు చేస్తామన్న మంత్రి
- మే నుంచి తల్లి వందనం పథకం ద్వారా ఆర్థిక సహాయం
- మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టీకరణ
- చుక్కల భూములపై త్వరలో నిర్ణయం ఉంటుందని వెల్లడి



కాకినాడ రూరల్ నియోజకవర్గం పండూరులో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు.

వివరాలు 2లో..

# అలా వచ్చారు.. ఇలా వెళ్లారు.. బీఏసీ మీటింగ్‌కు కేసీఆర్ డుమ్మా




తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల వేళ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీరు మరోసారి చర్చనీయాంశంగా మారిం ది. బుధవారం (మార్చి 12) ప్రారం భమైన బడ్జెట్ సమావేశాలకు హాజరైన కేసీఆర్.. ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ప్రసంగించిన వెంటనే అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కీలకమైన

వివరాలు 2లో..

# రూల్స్ అంటే రూల్సే... తనే వెళ్లి స్పీకర్ ను కలిసిన చంద్రబాబు

- పక్కా ప్రోటోకాల్ పాటించిన సీఎం చంద్రబాబు
- సీఎం చంద్రబాబును కలవాలన్న అయ్యన్నపాత్రుడు
- స్పీకర్ రాజ్యాంగపరంగా అత్యున్నత స్థాయిలో ఉంటారన్న చంద్రబాబు
- తానే వెళ్లి స్పీకర్ ను కలుస్తానని వెల్లడి



వివరాలు 2లో..

## తెలంగాణలోని పరిస్థితికి చావు డప్పు కొట్టాలి కానీ గవర్నర్ ప్రసంగం పెళ్లికి డీజే కొట్టినట్లుగా ఉంది

- రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరిస్తున్నట్లుగా గవర్నర్ ప్రసంగం సాగిందని విమర్శ
- గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేత ప్రెస్ మీట్‌లా ఉందని ఎద్దేవా
- గవర్నర్ చేత అబద్ధాలు చెప్పించారన్న కేటీఆర్

వివరాలు 2లో..



# తెలంగాణకు అన్నదాతలే ఆత్మ..

"మా ప్రభుత్వం సామాజిక న్యాయం, సంక్షేమానికి కట్టుబడి ఉంది. అభివృద్ధి వైపు అడుగులు వేస్తోంది. రైతులే తెలంగాణ ఆత్మ. వారికి మద్దతివ్వడం, శక్తిమంతులుగా తీర్చిదిద్దడమే మా బాధ్యత. దేశంలోనే అత్యధికంగా 260 లక్షల టన్నుల ధాన్యం పండిస్తున్న రాష్ట్రం తెలంగాణ. రుణమాఫీలో భాగంగా రూ.20,616.89 కోట్లతో 25.35 లక్షల మంది రైతులకు ప్రయోజనం కల్పించాం. రైతుభరోసా కింద ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు అందిస్తున్నాం. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఏటా రూ.12 వేలు ఇస్తున్నాం. సన్నరకాలను పండించే రైతులకు క్వింటాకు రూ.500 బోనస్ కింద రూ.1,206.44 కోట్లు విడుదల చేశాం.

**మహిళలకు కొత్త అవకాశాలు**

ప్రభుత్వం మహిళలకు కొత్త అవకాశాలను కల్పిస్తోంది. ఇందిరా మహిళాశక్తి మిషన్ ద్వారా రూ.లక్ష కోట్ల ఆర్థిక సహాయం అందించి వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నాం. మహాలక్ష్మి పథకం గేమ్‌ఛేంజర్. దాని ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాం. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. మహిళలకు 1,000 మెగావాట్ల సౌర విద్యుత్తు ప్రాజెక్టుల నిర్వహణను అప్పగిస్తున్నాం.

**యువతకు చేయూత**

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలను పెంచుతున్నాం. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు అగ్రశ్రేణి శిక్షణ ఇస్తున్నాం. సివిల్ సర్వీసు పరీక్షల ఆశావహుల కోసం 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం' చేపట్టాం. క్రీడల్లో ప్రపంచస్థాయి అథ్లెట్ల తయారీకి యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటుపై దృష్టి పెట్టాం. పోలీసు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌కు ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. సమర్థమైన విపత్తు ప్రతిస్పందన యంత్రాంగం కోసం ప్రత్యేకదళం ఏర్పాటు చేసింది.

**విద్యావ్యవస్థలో మార్పులు**

ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులకు డైట్ ఛార్జీలను 40%, కాస్మెటిక్ ఛార్జీలను 200% పెంచాం. సమీకృత గురుకుల పాఠశాలల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు సమానావకాశాలు కల్పించనున్నాం. విద్యావిధానాన్ని పటిష్ఠం చేసేందుకు విద్యాకమిషన్ ఏర్పాటు చేశాం. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల అభివృద్ధిలో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పించాం.

**పేదలకు మరింత చేరువైన వైద్యం**

ఆరోగ్యశ్రీ పరిధిని రూ.10 లక్షల వరకు పెంచి, కొత్తగా 163 చికిత్సలను చేర్చడంతో వైద్యం పేదలకు మరింత చేరువైంది. ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్యం అందిస్తున్నాం.

**మార్పు దిశగా...**

సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ద్వారా మార్పు దిశగా చర్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. అత్యంత పారదర్శకంగా, శాస్త్రీయ పద్ధతిలో చేపట్టిన సర్వే ఆధారంగా బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం బిల్లు ప్రతిపాదించింది. జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఎస్సీ వర్గీకరణ కోసం బిల్లును ప్రవేశపెట్టనుంది. కృష్ణా జలాల్లో తెలంగాణ న్యాయబద్ధమైన వాటాను పరిరక్షించుకోవడానికి ట్రైబ్యునల్-2 సమక్షంలో ప్రభుత్వం వాదనలను వినిపించింది. నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో భూవివాదాల పరిష్కారం, భూరికార్డుల పారదర్శకత, యాజమాన్యానికి రక్షణ కలుగుతుంది.

**పట్టణ, పారిశ్రామిక వృద్ధిలో...**

మెట్రో రైలు నెట్‌వర్క్ విస్తరణ, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ ఏర్పాటు ద్వారా పట్టణ జీవితాన్ని, ఆర్థిక సామర్థ్యాన్ని పునర్‌నిర్వచించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశంలోనే తొలి నెట్‌జీరో సిటీగా, ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను ప్రోత్సహించడానికి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని ఏర్పాటు చేస్తోంది. శాసనమండలి, శాసనసభసభ్యులు అత్యంత ఆసక్తితో, శ్రద్ధతో బడ్జెట్ చర్చల్లో పాల్గొనాలి.

**చెక్కుచెదరని సంకల్పంతో...**

ఎంఎస్‌ఎంఈలకు ఆర్థిక మద్దతు అందిస్తున్నాం. ఔషధ, ఎలక్ట్రానిక్స్, ఐటీ, పునరుత్పాదక ఇంధనం, ఆహారశుద్ధి ప్రత్యేకపార్కులను ఏర్పాటు చేస్తున్నాం. దావోస్‌లో పర్యటించిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని బృందం డేటా సెంటర్లు, ఎలక్ట్రానిక్ వాహనాలు, ఆహారశుద్ధి, హరిత ఇంధన పరిశ్రమల స్థాపనకు రూ.1,78,950 కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. దీని ద్వారా 49 వేల ఉద్యోగాలు రానున్నాయి. జౌళి, మరమగ్గాల కార్మికుల కోసం వేములవాడ వద్ద రూ.50 కోట్లతో ప్రభుత్వం నూలు డిపోను ఏర్పాటు చేస్తోంది. పర్యావరణ, వారసత్వ, సాహస పర్యాటకాలను ప్రోత్సహించడానికి పర్యాటక విధానాన్ని రూపొందించాం. దేవాలయ, గిరిజన, ఆతిథ్య రంగాల పర్యాటకంపైనా దృష్టి సారించాం. గ్రీన్ ఎనర్జీ విధానం-2025 ద్వారా రాబోయే దశకంలో సౌర, పవన, ఇంధన నిల్వలను పెంచనున్నాం. 2029-30 నాటికి 6000 ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నాం.

# ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్

ఈ నెల 19వ తేదీన తెలంగాణ బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. రేపు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది.ఈ నెల 14వ తేదీన హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవును ప్రకటించారు. ఈ నెల 27వ తేదీ వరకు బడ్జెట్ సమావేశాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 21 నుంచి 26వ తేదీ వరకు వివిధ పద్దులపై చర్చ చేపట్టనున్నారు.

# ఏప్రిల్‌లో గ్రాండ్‌గా 'గద్దర్' అవార్డులు..

2014 నుండి 2023 వరకు ఏడాదికో ఉత్తమ చిత్రం చొప్పున గద్దర్ అవార్డులను ప్రకటిస్తామని ప్రముఖ సినీ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ చైర్మన్ దిల్ రాజు వెల్లడించారు. ఏప్రిల్‌లో అంగరంగ వైభవంగా అవార్డుల వేడుకను నిర్వహిస్తామని తెలిపారు. తెలుగుతో పాటు ఉర్దూ సినిమాలకు కూడా గద్దర్ అవార్డుల్లో ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి కొన్ని మార్పులతో పాత విధానాన్నే అమలు చేస్తామని చెప్పారు.

గద్దర్ అవార్డుల విధివిధానాలను ఖరారయ్యాయని తెలిపారు. సినిమా అవార్డుల అంశాన్ని వివాదం చేయవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పైడి జయరాజ్, కాంతారావు పేర్లతో గౌరవ అవార్డులు ఇస్తామని వెల్లడించారు. 'సింహ' అవార్డుల దరఖాస్తులకు డబ్బులను తిరిగి ఇస్తామని హామీ ఇచ్చారు.

# అబద్ధాల ప్రాతిపదికన రాష్ట్రాన్ని నడపను

- మొదటి పేజి తరువాయి

సీఎం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో విద్యావ్యవస్థ, ఆర్థిక పరిస్థితిని వివరించారు. "మీకిప్పుడు ఉద్యోగాలిచ్చాం. వెంటనే దిగిపోండని అంటే ఊరుకుంటారా? రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించాలని మీరు మమ్మల్ని ఆశీర్వదించారు. కేసీఆర్ మాత్రం 10 నెలలకే దిగిపోవాలని అంటున్నారు. నన్ను పనిచేయనివ్వాలి కదా... పదేళ్లలో ఆయన సరిగా పనిచేసుంటే నాకు అవకాశమే వచ్చేది కాదు కదా! ఆయన వదిలేసిన ఎస్ఎల్‌బీ సీని మేం పూర్తి చేస్తుంటేనే కదా... దుర్ఘటన జరిగింది. ఆయన రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం చేపడితే కట్టుడు... కూలుడు అయిపోయింది. అయినా, మాపై కేసీఆర్ కుటుంబమంతా ఫ్యామిలీ ప్యాకేజీలా అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు.

**దేనికెంత పంచాలో ఉద్యోగ మిత్రులే చెప్పాలి...**

కేసీఆర్ మాకు వారసత్వంగా ఇచ్చింది అప్పులు... తప్పులు మాత్రమే. రూ.ఏడు లక్షల కోట్ల అప్పులను నజరానాగా ఇచ్చివెళ్లారు. రాష్ట్రానికి ప్రతినెలా ఆదాయం రూ.18 వేల కోట్ల నుంచి రూ.18,500 కోట్లు వస్తోంది. అందులో ఉద్యోగుల జీతభత్యాలకు రూ.6,500 కోట్లు, అప్పులకు రూ.6,500 కోట్లు పోతాా. మిగిలేవి రూ.5 వేల కోట్ల నుంచి రూ.5,500 కోట్లు. ఆ మొత్తాన్ని 25-30 పథకాలకు సర్దుబాటు చేయాలి. ఇప్పుడున్న పరిస్థితిలో... నెలకు కనీసం రూ.22 వేల కోట్లు అవసరం. కుటుంబంలో ఆదాయం సరిపోకపోతే కొన్ని బిల్లులను ఆపేస్తుంటాం. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వమూ రొటేషన్ చేస్తోంది. అణాపైసాతో సహా మీ ముందు పెడతా. మీరే కమిటీ వేసుకొని దేనికెంత పంచాలో చెప్పండి.

నియామకాల వాయిదాలతో అన్యాయం చేశారు

గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను పదేళ్లపాటు వాయిదా వేసింది. వ్యక్తిగతంగా మీకే కాదు... తెలంగాణ జాతికే అన్యాయం చేసింది. పాతికేళ్లకే ఉద్యోగంలోకి రావాల్సిన మీరు 36 ఏళ్లకు చేరారంటే ఎంతలా నష్టపోయారో ఆలోచించండి. అందుకే తొలి ఏడాదిలోనే 57,946 ఉద్యోగాలిచ్చాం. సమస్యలను నేను చూసుకుంటా. విద్యార్థుల భవిష్యత్తును మీరు చూసుకోండి.

**ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష ఖర్చు చేస్తున్నాం**

ప్రైవేట్ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థి ఫీజు రూ.25 వేల నుంచి రూ.30 వేలు ఉంటుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై మేం ఏడాదికి రూ.80 వేల నుంచి రూ.లక్ష ఖర్చు చేస్తున్నాం. అందులో టీచర్ల జీతభత్యాలే ఎక్కువగా ఉంటాయి. విద్యా వ్యయాన్ని మేం భావితరాలపై పెట్టుబడిగా భావిస్తున్నాం. అయితే ఫలితాలు కూడా సాధించుకోవాలి కదా? తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఎందుకు విశ్వసించడం లేదో పరిశోధన చేయాలి కదా. విద్యావ్యవస్థ ప్రక్షాళనలో భాగంగా 55 రోజుల్లోనే 11 వేల టీచర్ల ఉద్యోగాలిచ్చాం. బదిలీలు, పదోన్నతులు కల్పించాం. రాష్ట్రంలో 100 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేస్తాం. ఇటీవలే 58 పాఠశాలల కోసం రూ.11,500 కోట్లు మంజూరు చేశాం. వచ్చే మూడేళ్లలో రూ.30 వేల కోట్ల వరకు ఖర్చు చేస్తాం. విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్స్ వర్సిటీ ప్రారంభించాం. క్రీడా అకాడమీ, క్రీడా వర్సిటీలను నెలకొల్పబోతున్నాం" అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వ సంస్థల్లో చదువుకుంటే గౌరవంగా భావించేలా అధ్యాపకులు పనిచేయాలని కోరారు.

కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కేశవరావు, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సీఎస్ శాంతికుమారి, సీఎం కార్యదర్శి మాణిక్‌రాజ్, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ విద్యాశాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య, విద్యాశాఖ కమిషనర్ ఈవీ నరసింహారెడ్డి, ఇంటర్‌బోర్డు కంట్రోలర్ జయప్రదబాయి తదితరులు పాల్గొన్నారు.

# అలా వచ్చారు.. ఇలా వెళ్లారు.. బీఏసీ మీటింగ్‌కు కేసీఆర్ డుమ్మా

- మొదటి పేజి తరువాయి

బీఏసీ సమావేశానికి హాజరు కావాల్సిన కేసీఆర్ ముఖం చాటేశారు. బీఏసీ సమావేశానికి హాజరు కాకుండానే.. గవర్నర్ ప్రసంగం తర్వాత అసెంబ్లీ నుంచి వెళ్లిపోయారు. బీఏసీ సమావేశానికి కేసీఆర్ డుమ్మా కొట్టడంతో బీఆర్ఎస్ పార్టీ తరుఫున మాజీ మంత్రులు హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి బీఏసీ మీటింగ్?కు హాజరయ్యారు. ముఖ్యమైన బీఏసీ సమావేశానికి కేసీఆర్ గైర్హాజరు కావడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కేసీఆర్ ఇలా వచ్చి.. అలా తూతు మంత్రంగా వెళ్లడంపై కాంగ్రెస్ శ్రేణులు విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక కేసీఆర్ కేవలం మూడే సార్లు అసెంబ్లీకి హాజరయ్యారు.

ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయడానికి ఒకసారి.. గత ఏడాది బడ్జెట్ సందర్భంగా మరోసారి హాజరైన కేసీఆర్.. ఈ ఏడాది బడ్జెట్ సందర్భంగా సెషన్?కు అటెండ్ అయ్యారు. గత ఏడాది బడ్జెట్ సందర్భంగా కేవలం బడ్జెట్ ప్రవేశపెట్టిన ఒక్కరోజే కేసీఆర్ సభకు హాజరయ్యారు. ఆ తర్వాత సెషన్ మొత్తానికి దూరంగా ఉన్నారు. ఈ సారి గవర్నర్ ప్రసంగానికి హాజరైన కేసీఆర్.. మిగిలిన సెషన్ మొత్తానికి దూరంగా ఉండనున్నట్లు తెలుస్తోంది.

ఇక.. స్పీకర్ ఛాంబర్లో జరిగిన బీఏసీ మీటింగ్?కు ప్రభుత్వం తరుఫున డిప్యూట సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి వెళ్లారు. బీజేపీ నుంచి ఆ పార్టీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలో బీఏసీ మీటింగ్లో ఖరారు చేయనున్నారు. అలాగే.. ప్రభుత్వం ఈ సెషన్లో తీసుకురానున్న బిల్లుల గురించి వివరించన్నారు.

# తెలంగాణలోని పరిస్థితికి చావు డప్పు కొట్టాలి కానీ గవర్నర్ ప్రసంగం పెళ్లికి డీజే కొట్టినట్లుగా ఉంది

తెలంగాణలో ప్రస్తుతం ఉన్న పరిస్థితికి చావు డప్పు కొట్టాలని, కానీ పెళ్లిలో డీజే కొట్టినట్లుగా అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అసెంబ్లీలో ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించిన అనంతరం సభ వాయిదా పడింది. అనంతరం

మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏదో ఉద్ధరించిందన్నట్లుగా గవర్నర్ ప్రసంగం సాగిందని విమర్శించారు. ఈ ప్రసంగం గాంధీ భవన్‌లో కాంగ్రెస్ నేతల ప్రెస్‌మీట్‌లా ఉందని ఎద్దేవా చేశారు.420 హామీల్లో ఒక్క హామీ నెరవేర్చకుండా లక్షల కోట్ల అప్పు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గవర్నర్ మందలిస్తారని భావించామని, కానీ గాంధీ భవన్‌లో కార్యకర్తలా ప్రసంగించారని ఆయన విమర్శించారు. ఒక్క కొత్త ప్రాజెక్టుకు ఇటుక కూడా ఈ ప్రభుత్వం పెట్టలేదని ఆయన అన్నారు. ఢిల్లీకి మూటలు పంపడానికే రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని విమర్శించారు. దావోస్ ద్వారా లక్షా డెబ్బై రెండు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని డబ్బా కొట్టారని, కానీ తాము తీసుకొచ్చిన కంపెనీలు ఈరోజు ఇతర రాష్ట్రాలకు తరలి పోయాయని అన్నారు.రుణమాఫీ పూర్తయిందని గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెప్పించిందని ఆరోపించారు. ఈ ప్రసంగంతో గవర్నర్ స్థాయిని తగ్గించారని విమర్శించారు. గవర్నర్ ప్రసంగంలో రైతులకు భరోసా ఇచ్చే ఒక్క మాట కూడా లేదన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు సాంత్వన, భరోసా ఇచ్చే మాట రాలేదని అన్నారు. రేవంత్ రెడ్డి చేతకానితనం వల్ల వేలాది ఎకరాలకు నీరు అందక పంటలు ఎండిపోతున్నాయని మండిపడ్డారు.సాగునీటి సంక్షోభం, రైతుల ఆత్మహత్యలపై గవర్నర్ ప్రసంగంలో ఊసు లేదన్నారు. గవర్నర్ ప్రసంగంలో కొత్త విషయాలు ఏమీ లేవని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వల్ల వరిధాన్యం ఉత్పత్తిలో భారతదేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ అయిందని గవర్నర్ ప్రసంగంలో చెప్పించారని, 14 నెలల కాలంలో ఇదంతా చేశారా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలోనే వరిధాన్యంలో తెలంగాణ ముందు నిలిచిందన్నారు.కాంగ్రెస్ హయాంలో పంటలు ఎండబెట్టడం వల్ల, రైతు బంధు ఇవ్వకపోవడం వల్ల, విద్యుత్ అస్తవ్యస్తం వల్ల, రైతుల ఆత్మహత్య వల్ల ఈ ఏడాది కాలంలో తెలంగాణ నెంబర్ వన్ అయిందా? అలా చెప్పడానికి సిగ్గుండాలని దుయ్యబట్టారు. లక్షల ఎకరాల్లో పంట ఎండిపోతుంటే రైతులను ఓదార్చడానికి ఒక్క మంత్రి, ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే రావడం లేదని ఆయన అన్నారు. ఊళ్లల్లోకి కాంగ్రెస్ నేతలు వస్తే ప్రజలు, రైతులు తరిమి తరిమి కొడుతున్నారని అన్నారు.తెలంగాణలోని ఏ గ్రామంలో కూడా 25 శాతం నుండి 30 శాతానికి మించి రుణమాఫీ జరగలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరుకు కూడా వెళ్లి చూద్దామని సవాల్ చేశారు. లక్షా అరవై రెండు వేల కోట్ల రూపాయల అప్పు చేసి ఒక్క పథకాన్ని కూడా ప్రారంభించని అసమర్థ ప్రభుత్వం అని మండిపడ్డారు. కమీషన్ ఇస్తేనే మంత్రులు పని చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.ఆర్ఆర్ ట్యాక్స్, కాంగ్రెస్ కమీషన్లను తట్టుకోలేక తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలయిందని అన్నారు. "తెలంగాణలో పరిస్థితి దారుణంగా ఉంటే, గవర్నర్‌తో చెప్పించిన ప్రతి పదం అబద్ధం, ఆయన నోటి నుండి వచ్చిన ప్రతి మాట అసత్యం, ప్రతి వాక్యం పచ్చి మోసం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఒక్క ప్రభుత్వ పాఠశాలనూ మూసేయం

- మొదటి పేజి తరువాయి

ఉన్న పాఠశాలల సంఖ్య 5,520 నుంచి 12,512కు పెరిగాయి' అని పేర్కొన్నారు.

ఒక్క పాఠశాల మూసేయం'ఒక్క ప్రభుత్వ పాఠశాలనూ మూసేసే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని లోకేశ్ స్పష్టం చేశారు. 'ప్రతి గ్రామంలో ఒక నమూనా ప్రాథమిక పాఠశాల ఏర్పాటుచేసి.. తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తాం. పాఠశాలల ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తాం. దీనికోసం అమరావతిలో ప్రపంచస్థాయి శిక్షణ అకాడమీ ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదన ఉంది. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితా ఆన్‌లైన్‌లో ఉంచుతాం' అని తెలిపారు .ఈ ఏడాదిలోనే ఉపాధ్యాయ నియామకాలు'ఎస్సీ వర్గీకరణపై కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందించిందని మంత్రి తెలిపారు. 'దీన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. దీనిపై చర్చ అనంతరం కేబినెట్ ఆమోదంతో ఎస్సీ కమిషన్‌కు పంపుతాం. కమిషన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత డీఎస్సీ ప్రకటన ఇస్తాం. ఈ ఏడాదిలోనే నియామక ప్రక్రియ పూర్తిచేస్తాం' అని పేర్కొన్నారు.

**ఉపాధ్యాయులపై వైకాపా పెట్టిన కేసులు ఎత్తేస్తాం**

'గత ప్రభుత్వం ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరిస్తామని మంత్రి ప్రకటించారు. 'ఉపాధ్యాయులను మద్యం దుకాణాల దగ్గర కాపలా పెట్టి వైకాపా అవమానించింది. 2022లో 1,570 మందిని నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేసింది. 45 యాప్‌లు తెచ్చి ఇబ్బంది పెట్టింది. టాయిలెట్ క్లీనింగ్ యాప్‌ను తొలగించాం. మిగిలిన యాప్‌ల భారాన్ని తగ్గించి.. ఒకే ప్లాట్‌ఫాం తీసుకొస్తాం' అని పేర్కొన్నారు.

**విద్యార్థులకు బ్యాగ్ బరువు తగ్గిస్తాం**

'ఒకటో తరగతి విద్యార్థులకు మొదటి సెమ్‌లో 2, రెండో సెమ్‌లో 2 చొప్పున మొత్తం నాలుగు పుస్తకాలు ఇస్తామని మంత్రి పేర్కొన్నారు. 'గతంలో 8 పుస్తకాలు ఇచ్చేవారు. అన్ని తరగతుల్లో పుస్తకాల సంఖ్య తగ్గించాం. ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ విజన్‌తో డెస్క్‌టాప్‌లను అందిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే జూనియర్ కళాశాలల్లో 16.61% ప్రవేశాలు పెరిగాయి' అని తెలిపారు.

# మే నెల నుంచి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమం చేరాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని తెలిపారు.

మే నెల నుంచి పాఠశాలలు తెరిచే సమయానికి సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయనున్నట్లు మంత్రి మనోహర్ తెలిపారు. దీని కోసం 1 లక్ష 14 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.ఏప్రిల్ నుంచి కొత్త పింఛన్లు, రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని, మే నెలలో తల్లి వందనం పేరుతో రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. 2028 నాటికి ఇంటింటికీ జలజీవన్ మిషన్ పథకం కింద కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని, అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చుక్కల భూముల సమస్యపై ముఖ్యమంత్రి త్వరలో నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. గ్రామాల్లో పంచాయతీల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారని, ప్రజలకు అవసరమైన తాగునీరు, ఇతర అవసరాలను గ్రామపంచాయతీ ద్వారా తీర్చనున్నట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యంపై ఎటువంటి అపోహలు వద్దని, ప్లాస్టిక్ బియ్యం ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. పౌష్టికాహారం అందించేందుకు ఫోర్టిఫైడ్ బియ్యం అందిస్తున్నామని, దీని కోసం ప్రభుత్వం ప్రతి కిలో బియ్యానికి రూ.46.10 ఖర్చు చేస్తోందని వివరించారు. పౌరసరఫరాల శాఖ ద్వారా బియ్యంతో పాటు పంచదార, కందిపప్పు అందిస్తున్నామని, భవిష్యత్తులో రాగులు, ఇతర మిల్లెట్స్ కూడా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

# ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా

- మొదటి పేజి తరువాయి

గత వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలను అక్కున చేర్చుకున్నామని చెప్పారు. వైసీపీ చెప్పిందంటే... తప్పకుండా చేస్తుందనే నమ్మకం ప్రజల్లో ఉందని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని విమర్శించారు. ప్రజల గొంతుకగా వైసీపీ పోరాడుతుందని చెప్పారు. వసతి దీవెనకు ఏడాదికి రూ. 1,100 కోట్లు, ఫీజు రీయింబర్స్ మెంట్ కు రూ. 2,800 కోట్లు కావాలని... అయితే కూటమి ప్రభుత్వం గత ఏడాది కేవలం రూ. 700 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకుందని మండిపడ్డారు. పిల్లలకు కేటాయింపులు చేయాల్సింది పోయి వారిని ఇబ్బందులకు గురి చేశారని విమర్శించారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో ఏ పార్టీ చేయనంత సంక్షేమం, అభివృద్ధిని వైసీపీ ప్రభుత్వం అందించిందని అన్నారు. ఈరోజు నిర్వహిస్తున్న పోరుబాటలో పాల్గొంటున్న యువత, వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. ఇన్నేళ్లుగా వైసీపీతో కలిసి నడుస్తున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

# జడ్జి సమక్షంలో కన్నీటి పర్యంతమైన పోసాని!

- మొదటి పేజి తరువాయి

న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు. కాగా, జడ్జి ఎదుట పోసాని కన్నీటిపర్యంతమయ్యారు. తనపై వ్యక్తిగత కోపంతో ఫిర్యాదు చేశారని వాపోయారు. తన ఆరోగ్యం బాగా లేదని, ఇప్పటికి రెండు శస్త్రచికిత్సలు జరిగాయని, స్టెంట్లు వేశారని తెలిపారు. 70 ఏళ్ల వయసులో నన్ను ఇబ్బంది పెడుతున్నారు... తప్పు చేస్తే నన్ను నరికేయండి... రెండ్రోజుల్లో బెయిల్ రాకపోతే ఆత్మహత్యే శరణ్యం...! అని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే పోసానికి పలు కేసుల్లో బెయిల్ వచ్చినప్పటికీ, సీఐడీ పోలీసులు పీటీ వారెంట్ పై అదుపులోకి తీసుకోవడంతో విడుదల సాధ్యపడలేదు.

# రూల్స్ అంటే రూల్సే... తనే వెళ్లి స్పీకర్ ను కలిసిన చంద్రబాబు

ఏపీ అసెంబ్లీలో నేడు ఆసక్తికర సన్నివేశం ఆవిష్కృతమైంది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, ప్రోటోకాల్ పట్ల చంద్రబాబు ఎంత నిబద్ధతతో ఉంటారో నిరూపితమైంది. అసలు ఏం జరిగిందంటే... ఇవాళ అసెంబ్లీ ప్రాంగణంలో తాను ముఖ్యమంత్రి చంద్రబాబును కలవాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారులకు తెలియజేశారు. ఈ విషయం తెలుసుకున్న చంద్రబాబు... అసెంబ్లీ స్పీకర్ రాజ్యాంగపరంగా ముఖ్యమంత్రి కంటే అత్యున్నత స్థాయిలో ఉంటారు... కాబట్టి నేనే స్వయంగా స్పీకర్ ఛాంబర్ కు వెళ్లి కలుస్తాను అని అధికారులకు బదులిచ్చారు. అనడమే కాదు... స్వయంగా వెళ్లి స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసి ఆయన హోదాకు తగిన గౌరవం ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న అయ్యన్నపాత్రుడు ఆశ్చర్యపోయారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ వడియారం ప్రభుత్వ పాఠశాలలో



**మార్చి 12 (సి కె న్యూస్)చేగుంట**
మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం ప్రాథమిక పాఠశాల రెడ్డిపల్లి నందు ఈరోజు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. సెల్ఫ్ గవర్నమెంట్ డే సందర్భంగా ఎంఈఓ రిషిక, హెడ్మాస్టర్ మధుప్రియ, డీఈఓ సోయఫ్.కాంప్లెక్స్ హెచ్ఎం రిశేష్ వ్యవహరించారు. ఉత్తమంగా బోధించిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులను అందజేశారు. ఉపాధ్యాయులు సుమతి, రజనీదాస్, రామకృష్ణ, సుమలత పాల్గొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా రక్షిత, షర్మిల, సహస్ర, నందిత, కీర్తన, సంజయ్, వర్షిత్, రామ్ చరణ్ లక్ష్మణ్ కార్తీక్ పాల్గొన్నారు

## ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు పోలంపల్లి పాఠశాలలో



**మార్చు 12 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ పోలంపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రాథమిక స్వయం పాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, డి ఈ ఓ, గా ఉదయ శ్రీ,, ఎంఈఓ, గా దీక్షిత, హెచ్ఎం గా హర్షవర్ధన్, ఉపాధ్యాయులుగా కార్తీక్,విష్ణువర్ధన్, శ్రీజిత, భాగ్యలక్ష్మి, అనూష, సుష్మిత, వరలక్ష్మి భాద్యతలు నిర్వర్తించారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు,డి శ్రీనివాస్,ఉపాధ్యాయులు, శ్రీకాంత్, కే సంతోషిరాణి పాల్గొన్నారు.

## కేజీహెచ్ భద్రతపై విశాఖ పోలీసుల ప్రత్యేక చర్యలు



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 12 :** విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, నగరంలోని ప్రముఖ పేదల ఆసుపత్రి కింగ్ జార్జ్ హాస్పిటల్ (కేజీహెచ్) భద్రతను పెంచే చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జిడి బాబు నేతృత్వంలో ప్రత్యేక గస్తీ విధులు అమలు చేయబడుతున్నాయి. గత రాత్రి ఇన్స్పెక్టర్ జిడి బాబు పోలీస్ సిబ్బందితో కలిసి కేజీహెచ్ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి, వారిపై విచారణ జరిపారు. ప్రజా శాంతి భద్రతకు విఘాతం కలిగించే ఎవరైనా కఠిన చర్యలు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. 24/7 పెట్రోలింగ్, గస్తీ విధులను మరింత కట్టుదిట్టం చేస్తామని తెలిపారు. ఇన్స్పెక్టర్ ప్రకటన ప్రకారం, కేజీహెచ్ లోని వైద్యులు, రోగులు, వారి బంధువుల భద్రతకు ప్రత్యేకంగా పోలీస్ పహారా ఏర్పాటు చేయబడింది. ఆసుపత్రిలోని ప్రధాన ప్రాంగణం, అత్యవసర విభాగం, బయటి ప్రదేశాల్లో నిరంతరం పోలీసు పహారా కొనసాగుతుందని తెలియజేశారు. పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు భద్రతా చర్యలను మరింత పటిష్ఠంగా అమలు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఇన్స్పెక్టర్ జిడి బాబు తెలియజేశారు. ప్రజలు అనవసరంగా ఆసుపత్రి పరిసరాల్లో తిరగవద్దని, అవసరమైన భద్రతా సహాయానికి ఎప్పుడైనా పోలీసులను ఆశ్రయించాలని ఆయన సూచించారు.ఏ సహాయం కావాలన్నా 24/7 ఇన్స్పెక్టర్ జి.డి బాబు కి స్వయంగా ఈ నంబర్ కి 9440796019 ఫోన్ చేసి తగిన సహాయ సహకారాలు పొందవలేనని తెలియజేయడం జరిగింది.

## నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో నో స్మోకింగ్ డే ప్రోగ్రాం




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:**నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి బుక్యా ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్తపు భానుచందర్ సహకారంతో శ్రీ సాయి గణేష యూత్ క్లబ్ ప్రెసిడెంట్ కదారి ఉష, రఘునాధపాలెం %వీజ్రూదీజ% బాయ్స్ రెసిడెన్సీ స్కూల్ లో నో స్మోకింగ్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా ఎస్సె రైటింగ్, అవేర్నెస్, ర్యాలీ నిర్వహించారు. ఇందుకు సహకరిచినందుకు స్కూల్ %ఎవీ% శ్రీ పి.సంజీవరావు, %ూజు% డి. క్రిష్ణ, స్కూల్ యాజమాన్యానికి నెహ్రు యువ కేంద్ర వారు కృతజ్ఞతలు తెలియజేసారు.

# ప్రగతి గ్రామ సమైక్య మహిళా దినోత్సవ వేడుకలు





- ఎస్.ఆర్.కె.టి స్కూల్ మేదర బస్తి సహకారంతో వేడుకలు
- 500 మంది మహిళలతో ఘనంగా వేడుకలు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి
- మహిళ శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా
- డాక్టర్ సాగరిక గైనకాలజిస్ట్ మాతా శిశు ఆస్పటల్
- డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ రూప
- ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు సెక్రటరీలకు ఘన సన్మానం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**చుంచుపల్లి మండలం గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య వివో పద్మ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ కే.టి స్కూల్ మేదర బస్తి కొత్తగూడెం వారి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా సింగరేణి గౌతమ్ పూర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లేనిన డాక్టర్ సాగరిక గైనకాలజిస్ట్ మాతా శిశు ఆస్పటల్ రామవరం డిస్టిక్ మిషన కోఆర్డినేటర్ రూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల సమానత్వం ఇంటి నుండే ప్రారంభం కావాలని నిరంతరం మహిళను గౌరవించాలని ఇంట్లో మగ పిల్లలను ఆడపిల్లలను సమానంగా చూడాలని వారన్నారు. సమాజంలో పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కలిగి ఉండాలని విద్యా ఉపాధి రాజకీయ రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో మహిళలు కీలక స్థానాలను అధిరోహించాలని వారన్నారు. మాజీ చైర్పర్సన్ సీతా లక్ష్మి మాట్లాడుతూ భర్త కాపు కృష్ణ ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందని అంతకుముందు టీచర్గా పని చేశానని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పురుషులతో సమానంగా ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉన్నారని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన కార్యానిర్వహకులు వివోఏ పద్మ రత్నకుమార్ ని అభినందించిన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ టిఆర్ఎస్ నాయకురాలు కాపు సీతాలక్ష్మి.. ఈ సందర్భంగా మహిళా శిశు సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నా మాట్లాడుతూ చదివే మహిళ సాధికారతకు ప్రధాన ఆధారమని అమ్మాయిలు చదువు ఆ కుటుంబానికి వెలుగునిస్తుందని తల్లిదండ్రులు తమ కుమార్తెకు పూర్తి స్వేచ్ఛనిస్తూ మంచి విద్యను అందించాలని వారు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. మహిళల కొరకు ఇందిరా శక్తి అనే కార్యక్రమాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్ని రంగాల్లో మహిళలు ఉండాలని ప్రభుత్వం ఇటువంటి ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని పథకాలు మహిళా చేతుల్లోనూ ఉంటున్నాయని భర్త వంద రూపాయలు ఇవ్వు అనే పరిస్థితి వచ్చిందని మహిళా విజయమని అన్నారు. అనంతరం డిస్టిక్ కోఆర్డినేటర్ రూప మాట్లాడుతూ ఈ సంక్షేమ శాఖలో ట్రాన్స్జెండర్ మహిళలు బాలికలు అందరికీ అండగా ఉంటుందని ఎవరైనా మనకు కష్టం వస్తే 181 కి కాల్ చేయవచ్చు అని మీకు ఏ కష్టం వచ్చినా ముందుగా చెప్పుకోవాలని వారు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆటల పోటీలు నిర్వహించిన ప్రగతి గ్రామ సమాఖ్య. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం వందమంది మహిళలను సన్మానించారు. ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు పంచాయతీ మహిళ సెక్రటరీలను శ్వేత మండల సమైక్య సీసీలు చుంచుపల్లి మండల వివో ఏల కు బొకే అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించిన ప్రగతి గ్రామ సమైక్య. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా లందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమాఖ్య అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల ఆర్గనైజర్ రత్నకుమార్.ఈ కార్యక్రమంలో మహిళా దినోత్సవ కమిటీ సభ్యులు ఉమా సుమ లావణ్య మల్లేశ్వరి మహిళ సాదరిక సభ్యులు సాహితీ ప్రియాంక సీసీలు భాగ్యమ్మ సత్యవతి పంచాయితీల మహిళా సెక్రటరీలు జక్కంపూడి షర్మిల అజ్మీరా ఇందిరా దండబోయిన లలిత బూదకూరి నర్మదా బానోతు భూమిక వివో ఏలు స్వర్ణ రేఖ రేష్మా రోస్ రమ జయ జాల విజయ కావ్య మై మున్నీసా స్వరూప లక్ష్మి యమునా శ్రీలత లావణ్య సంకీర్తన మహేశ్వరి సరిత అకౌంటెంట్ వింధ్య ఎమ్మెస్ అధ్యక్షురాలు రాజకుమారి. అందర్నీ ఉత్తేజపరిచిన యాంకర్ స్నేహ. ఈ కార్యక్రమం విజయవంతంలో కృషిచేసిన మాజీ వార్డు నెంబర్ శివ లక్ష్మణ్ సతీష్ గిరి కి కృతజ్ఞతలు తెలియజేసిన ప్రగతి గ్రామ సమైక్య.

## సమగ్ర వ్యవసాయం తోనే అధిక దిగుబడులు సాధించవచ్చు.

### జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 12,**సమగ్ర వ్యవసాయం తోనే అధిక దిగుబడులు సాధించవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం రామవరం లోని రైతు వేదికలో వాలంతరి, రాజేంద్రనగర్ హైదరాబాద్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బృందంతో ఏ ఈ ఓ లకు, రైతులకు నీటి నిర్వహణ, మట్టి, నీటి సంరక్షణ, యాజమాన్య పద్ధతులపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర వ్యవసాయం తోనే అధిక దిగుబడులు సాధించవచ్చని ఇందుకు గాను నీటి కుంటల నిర్మాణం, మునగ సాగు, ఆయిల్ ఫామ్, అజోల్ల పెంపకం, తిప్ప, కరక్కాయ వంటి ఔషధ మొక్కలను పుట్టగొడుగుల పెంపకం, పెంపకం, తుల పెంపకం ద్వారా రైతులు అదనంగా ఆదాయం సంపాదించ వచ్చని, ఆ దిశగా రైతులను ప్రోత్సహించాలని ఏఈఓ లను ఆదేశించారు. రెండు రోజులపాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమంలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్, ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి మరియు జిల్లాలోని వ్యవసాయకు సంబంధించిన ప్రస్తుత పంటల యొక్క సమస్యలు మరియు పరిష్కారాల పై శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వాలంతరీ డైరెక్టర్ విజయ గౌరీ, వ్యవసాయ సహాయ సంచాలకులు నరసింహారావు మరియు వాలంతరీ ఏ డి ఏ సునీత మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఇంకుడు గుంతల నిర్మాణాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉండాలి.



### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,** జల సంచయ్ జన్ భగీదారి క్యాచ్ ద రైన్ అమలులో భాగంగా దేశంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలపటమే లక్ష్యం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం కొత్తగూడెం హమాలీ కాలనీలో జల సంచయ్ జన్ భగీ దారి అమలులో భాగంగా కలెక్టర్ స్వయంగా ఇంకుడు గుంతల నిర్మాణానికి ఎంత సమయం పడుతుంది, ఎలా నిర్మించాలి అని పరిశీలించారు. దీనిలో భాగంగా కలెక్టర్ స్వయంగా ఇంకుడు గుంత ను త్రవ్వారు. స్థానికంగా ఉన్న యువకులతో మమేకమై వారితో కలిసి ఇంకుడు గుంటల నిర్మాణాన్ని కలెక్టర్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన భూగర్భ జలాలను అభివృద్ధి పరచడానికి ఇంకుడు గుంతల ఆవశ్యకతను యువకులకు వివరించారు.1ల1 ఇంకుడు గుంత తవ్వకానికి గంటన్నర సమయం మాత్రమే పట్టిందని, యువకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని, భవిష్యత్తు కాలంలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ ఫలితాలు నిలిపివేయకుంటే స్టేషన్ ఘనపూర్ లో సీఎంను అడ్డుకుంటాం



**సీకే న్యూస్ మార్చి 12 బుధవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
సీఎం మాలాల పక్షాన ఉంటాడో మాదిగల పక్షాన ఉంటాడో తక్షణమే తేల్చుకోవాలి.
మాలల ఒత్తిడికి తన సీటును కాపాడుకోటానికి ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తున్నా సీఎం రేవంత్ రెడ్డి
ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ.
ధర్మసాగర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ,ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని చేస్తున్న రిలే నిరాహార దీక్షలు నాలుగోవ రోజుకు చేరుకున్నాయి
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ.
పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని నిండు అసెంబ్లీలో చెప్పి వర్గీకరణ అమలు చేసి వర్గీకరణ ద్వారానే ఉద్యోగ నియమాక లను,ఫలితాలను భర్తీ చేస్తానని చెప్పి తీర సమయానికి మాదిగలను నమ్మించి మాలలకు మేలు చేస్తూ మాదిగల గొంతులు కోస్తున్నాడు గతంలో రేవంత్ రెడ్డి మాదిగలు చేయబట్టే మాదిగల ఓట్లతోనే నేను జెడ్పిటిసి అయ్యాను,ఎమ్మెల్యే అయ్యాను, ఎమ్మెల్సీ అయ్యాను, సీఎం అయ్యాను,అని అనేక ప్రగల్బాల్ పలికి తీర సమయానికి మాలల ఒత్తిడికి తన సీఎం సీటును కాపాడుకోవడం కోసం మాదిగలకు తీరని అన్యాయం చేస్తున్నాడు కావున రేవంత్ రెడ్డి మీ రాజకీయ భవిష్యత్తును, భవిష్యత్తులో మాదిగలు తగిన గుణపాఠం చెప్పి నిన్ను రాజకీయ సమాధి చేస్తారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం. అన్నారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మాదాసి అబ్రహం,
బిజెపి నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ పెనుమండ్ల వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి, (మద్దెల ఎల్లేష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, సిపిఐ మండల కార్యదర్శి కొట్టే వెంకటేశం సిపిఐ మండల కార్యదర్శి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మాచర్ల బాబు మాదిగ,
మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే శంకర్,
ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే కళ్యాణ్,
ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంగార బిక్షపతి,
ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పుట్ట ప్రణయ భాస్కర్,
సిపిఐ మండల నాయకులు సింగపురం కొమురయ్య,
వల్లపు గట్టుమలు కర్ర రాజిరెడ్డి కొట్టె లింగయ్య,
తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి..

- మార్చి 15లోగా వంద శాతం ఆస్తి పన్ను వసూలు చెయ్యాలి..
- ప్రతి రైతు వ్యవసాయ భూమిలో ఫారం పాండ్ ఖచ్చితంగా ఏర్పాటు చేయాలి..
- రేపు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలలోని పాఠశాల లు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల తవ్వకాలు చేపట్టాలి..
- ఇందిరమ్మ ఇండ్ల ఎల్ -1 జాబితాను శనివారం లోగా పూర్తి చేయాలి..
- అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఉపాధి హామీ అధికారుల ను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అతను విద్యాచందన తో కలిసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ వారిగా పని దినాలు చేపడుతున్న పనులు, ఆస్తి పన్ను వసూలు పురోగతి, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ఎల్ ఆర్ ఎస్ పెండింగ్ దరఖాస్తులు తదితర అంశాలపై జిల్లాలోని తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు మరియు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం కింద ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం గల పనులు పై దృష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల పని దినాలు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో చేపడుతున్న ఫారం పాండ్స్, ఫీడర్ ఛానల్ పనులు, రోడ్డు ఫార్మేషన్,ట్రెంచ్ వర్కులు, బౌండరీలు తదితర పనులకు సంబంధించి అంశాలపై క్లస్టర్ల వారీగా సమీక్షించారు. క్లస్టర్ల వారీగా చేపట్టే పనులలో లేబర్ మొబలైజేషన్ ఎక్కువగా ఉండాలని, వారికి పని దినాలు కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలోని ప్రతి రైతు తన వ్యవసాయ భూమిలో ఫారం పాండ్స్ కచ్చితంగా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో బోరు పై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతుల వివరాల జాబితా తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఫారం పౌండ్స్ తవ్వడం ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని, పందిరి సాగు, చేపల పెంపకం ద్వారా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని కలెక్టర్ తెలిపారు. భూగర్భ జలాలను పెంచడం కోసం, ఆనంద కాలంలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ప్రతి రైతు కచ్చితంగా ఫారం పౌండ్ లు ఏర్పాటు చేయవలసిందే అని ఆయన స్పష్టం చేశారు. మార్చి 31 వ తారీకు లోపల ఉపాధి హామీ పనులన్నీ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో ప్రయోగాత్మకంగా గ్రామాల అభివృద్ధిలో యువతను భాగస్వామ్యం చేసేలా, రేపు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయా ల్లో ఒకచోట ఇంకుడు గుంతలు తవ్వకాలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పనులన్నీటిని ఉపాధి హామీ పథకంలో కాకుండా గ్రామాల్లోని అందరి సమన్వయంతో నిర్వహించాలని దానికి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఒక గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, రహదారుల పక్కన ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని ఆయన తెలిపారు. చేపట్టిన నిర్మాణాలు అన్నింటి నీ జల సంచేయ్ జన్ భగీదారి ప్రోగ్రాంలో అప్లోడ్ చేయాలని, దాని ద్వారా దేశంలోని జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణాల్లో మొదటి నిలిచేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

మార్చి 15 తేదీలోగా జిల్లాలోని అన్ని ఆస్తి పన్నుల బకాయిలు 100% వసూలు చేయాలని పంచాయతీ సెక్రటరీలను కలెక్టర్ ఆదేశించారు. మార్చి 15 తరువాత ఎవరైతే బకాయిలు చెల్లించలేదో వారి వివరాలను ఫ్లెక్సీల ద్వారా గ్రామాలలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయాలని, లేదా ఇంటిముందు డప్పులు వాయించాలని కలెక్టర్ తెలిపారు. ఆస్తి పన్నులు ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో పెండింగ్లో ఉన్న ధరణి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో సమస్యలను సత్వరమే పరిష్కరించి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల ఎల్ వన్ జాబితాను శనివారంలోగా క్షేత్ర స్థాయిలో పరిశీలించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, పంచాయతీరాజ్ ఈ ఈ కాశయ్య, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్, నలిని, డి ఎల్ పి ఓ సుధీర్, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చదువులో వెనుకబడ్డ పిల్లలకు కృత్రిమ మేధస్సుతో విద్యాబోధన అందించాలి.

- ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 12,**
చదువులో వెనుకబడ్డ పిల్లలకు కృత్రిమ మేధస్సుతో విద్యాబోధన చేయడం పిల్లలకు ఎంతో ఉపకరిస్తుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం సారపాక లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేధస్సుతో విద్యార్థులకు విద్యాబోధన చేస్తున్న తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చదువులో వెనుకపడ్డ పిల్లలను గుర్తించి విద్యార్థుల అభ్యాసన మెరుగుపడడానికి మరియు విద్యార్థుల స్థాయిని అంచనా వేయడానికి ఇది ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. అలాగే అభ్యాస కృత్యాలు ప్రతి విద్యార్థికి నిర్వహించడం వలన విద్యాభ్యాసం పట్ల పిల్లలలో మరింత ఉత్సాహం పెంపొందించ వచ్చుని, కఠినమైన పదాలు కాకుండా చిన్న తరగతుల వారికి ఇంగ్లీషులో చిత్రాల ద్వారా కృత్యాలు నేర్పడం, గేమ్స్ మరియు లెసన్స్ సంబంధించిన వర్క్ బుక్ లాంటివి చిన్న చిన్న పదాలు అర్థమయ్యేలా నేర్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బూర్గంపాడు మండలంలోని అంజనాపురం మోరంపల్లి బంజారా బూర్గంపాడు నాగినేని ప్రోలు సారపాక లోని గాంధీనగర్ పాఠశాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారని ఎంఈఓ ఎదు నరసింహారావు ప్రాజెక్ట్ అధికారికి తెలిపారు.
ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు, ఫ్యాకల్టీలు లక్ష్మీ ప్రసన్న, గోపాలరావు, శ్రీనివాసరావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్గానిక్ సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు.

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**
ప్రజల ఆరోగ్యాన్ని హాని తలపెట్టే పంటలు కాకుండా ఆర్గానిక్ సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అటువంటి పంటలు పండించే విధంగా ఆదివాసి గిరిజన రైతులకు సాగులో మెలకువలు సూచనలు సలహాలు అందించాలని అభ్యుదయ రైతు లక్ష్మారెడ్డి ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అభినందించారు.
బుధవారం బూర్గంపాడు మండలం గుట్ట లక్ష్మీపురం గ్రామంలోని అభ్యుదయ రైతు సేంద్రీయ ఎరువులతో సాగు చేస్తున్న పుచ్చ కాయల పంట మరియు మిరప పంట జామకాయ పంటలను ఆయన పరిశీలించారు. పంటలు సాగు చేస్తున్న విధానాన్ని యాజమాన్య పద్ధతుల గురించి రైతును అడిగి తెలుసుకున్నా అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందడానికి ఆర్గానిక్ పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. అభ్యుదయ పామాయిల్ మొక్కలు పెంచుతూ అంతర్ పంటలుగా రైతు సాగు చేస్తున్న పుచ్చకాయ పంట మరియు మిరప సాగు చేస్తున్న విధానం చాలా బాగుందని అన్నారు. 20 లక్షల ఖర్చుతో 20 ఎకరాలలో పుచ్చకాయ పంట సాగు చేస్తున్నానని, ఎకరానికి అసాధారణమైన పుచ్చకాయ దిగుబడి వస్తుందని, కలకత్తా వారు అందించే ఈ మ్యాక్స్ విత్తనం ద్వారా ఈ పంట సాగు చేస్తున్నానని మార్కెటింగ్ సౌకర్యం కూడా కలకత్తా వారే కొనుగోలు చేస్తారని, 70 రోజులలో జాగ్రత్తగా కాపాడుకుంటే పంట చేతికి వస్తుందని, ఎకరానికి 25 టన్నుల పుచ్చకాయ దిగుబడి వస్తుందని అలాగే పొన్ను స్వామి సేంద్రియ ఎరువులతో పండించే మిరప తోట నాలుగు ఎకరాల వరకు చేస్తున్నానని ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని పిఓకి తెలిపారు.
ఎటువంటి హానికరం లేకుండా ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్న లక్ష్మారెడ్డి ని గిరిజన రైతులు ఆదర్శంగా తీసుకొని సేంద్రియ పంటలపై దృష్టి సారించాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ ఉదయ భాస్కర్, హార్టికల్చర్ అధికారి వేణుమాధవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆమె పోరాటాలకు వందనం......

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.సీతలక్ష్మిని సత్కరించిన ఉపాధ్యాయ మహిళా విభాగం.....
- టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు......



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,( సాయి కౌశిక్),మార్చ్ 12,**భద్రాచలం పట్టణంతో పాటు ఏజెన్సీ ప్రాంత మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ అతివలకు ఆదర్శంగా నిలవడమే కాకుండా ప్రజానాట్యం మండలి ఆధ్వర్యంలో కళాకారులను తయారు చేస్తూ బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు అయిన డి సీతాలక్ష్మిని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. మహిళా దినోత్సవ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మహిళ విభాగ ఆధ్వర్యంలో నిర్వహించిన చైతన్య సదస్సులో భద్రాచలం పట్టణానికి చెందిన వివిధ రంగాల లో రాణిస్తు ప్రతిభను చూపిస్తున్న మహిళలను గౌరవిస్తూ సత్కరించారు. అందులో భాగంగా నిరంతరం మహిళా సమస్యలపై పోరాటం నిర్వహిస్తూ మహిళా హక్కుల కోసం నినదీస్తున్న డి సీతాలక్ష్మిని మహిళా ఉపాధ్యాయ నాయకులు శాలవత్స సత్కరించి మెమోటాని బహుకరించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మహిళా విభాగం నేతలైన జి స్వర్ణ జ్యోతి బి సునీత లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు. ఆడపిల్లలను చదువులో ప్రోత్సహిస్తేనే దేశానికి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎంతోమంది మహిళలు రాజకీయంగా వ్యాపారవేత్తలుగా విద్య వంతులుగా వివిధ సాంస్కృతిక కళా రంగాలలో రాణిస్తున్నారని అలాంటి మహిళలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్న లక్ష్యంతో టీఎస్ యుటిఎఫ్ మహిళ విభాగ ఆధ్వర్యంలో చైతన్య సదస్సు నిర్వహించి ప్రత్యేకతను చాటుకుంటున్న మహిళలను సత్కరించడం జరుగుతుందని వారు తెలిపారు. అనంతరం డి సీత లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు అవకాశం ఇస్తే సాధించలేనిది ఏమీ లేదని ఉపాధ్యాయ ఉద్యమ మహిళ విభాగం నాయకులు రుజు చేస్తున్నారని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం నిర్వహిస్తున్న యుటిఎఫ్ మహిళ విభాగం ఆధ్వర్యంలో ఎన్నో విజయాలు సాధించారని గుర్తు చేశారు. తోటి మహిళలు యొక్క ప్రతిభను గుర్తిస్తూ ఇటువంటి అభినందనల కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఈ ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని సీతా లక్ష్మి స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వివిధ రంగాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మానవత్వం పరిమళించే యువ దంపతులకు హార్దిక శుభాకాంక్షలు

- మాజీ మార్కెట్ చైర్మెన్ ప్రవీణ్ కుమార్
- జన్మ జన్మలకు ఇలా సేవచేసే భాగ్యం కలుగాలి
- ప్రజలకోసం ప్రతిస్పందించే మనుసున్న ప్రజా ప్రతినిధి
- మన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్
- బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు శతమానం భవతి అని దీవెనలు అందించిన ప్రముఖులు
- పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలు

**మార్చ్ 12 ( సీ కే న్యూస్) చేగుంట**
మానవత్వం పరిమళించే బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ యువ దంపతులకు పెళ్లి రోజు పురస్కరించుకొని సర్వత్ర హార్దిక శుభాకాంక్షలు తెలిపి అభినందించి ఆశీర్వదించారు. ఆది దంపతులైన వీరిద్దరూ జన్మ జన్మలకు ఇలా సేవచేసే భాగ్యం కలుగాలి అని దీవించారు. ప్రజల కోసం ప్రతిస్పందించే, పరితపించే మనుసున్న ప్రజా ప్రతినిధి మన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ లు అని వేనోళ్ళ కొనియాడారు. బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా శతమానం భవతి అని దీవెనలు ప్రముఖులు దీవెనలు అందించి ఆశీర్వదించారు. వివరాల్లోకి వెళ్లితే... మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ ముద్దుబిడ్డ బుడ్డ రామయ్య బుడ్డ బాలవ్వ మనుమడు, బుడ్డ బాలయ్య పోచవ్వ దంపతుల కొడుకు బుడ్డ భాగ్యరాజ్ చందాయిపేట గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండి తనకు ఉన్న అనుభవంతో గ్రామంలో మంచిచెడులు తెలుసుకున్న భాగ్యరాజ్, సర్పంచ్ ఎన్నికల్లో ఆయన భార్య బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ 2019 వ సంవత్సరంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పోటీ చేయించి గ్రామ ప్రజలు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో 951మెజార్టీతో ఘన విజయం సాధించారు. అప్పటినుంచి ప్రజాసేవలో ముందుండి గ్రామమలో నెలకొన్న సమస్యలపై అను నిత్యం అధికారులతో అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యత తనపై వేసుకున్నారు. నిరుపేదలకు అండగా నిలిచి అభాగ్యులకు ఆదుకున్న అపర చాణక్యుడు. గ్రామంలో నిరుపేదలుగా ఉన్న వారికి నేనున్నానంటూ ఏ ఆపద వచ్చిన ఇంటికి పెద్ద కొడుకు లాగా మనసున్న మారాజు లాగా ఆదుకునే మనస్తత్వం కలిగిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అని చెప్పుకోవచ్చు. నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెండ్లి లు అయితే ఆడపడుచుల కుటుంబానికి పుస్తె మట్టెలు తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. అంతే గాకుండా మరణించిన వారికీ ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచి ఆదుకున్న మాస్. గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి దశదిన కర్మకు 50 కేజీల బియ్యం తో పాటు రెండు వేలు రూపాయల ఆర్థిక సాయం ఎందరికో అందజేసిన ఘనత భాగ్యరాజ్ దంపతులకు దక్కింది. ఎవరైనా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా తనకు తోచినంత సహాయం అందించేవారు.



మెదక్ జిల్లా ఉత్తమ సర్పంచిగా అవార్డు అందుకొని ఉత్తమ సేవకునిగా నిలిచిన దాన గుణం కలిగిన దాన కర్ణుడు మన స్వర్ణలత భాగ్య రాజు. గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించిన అధికారులు ప్రజలకు సేవ చేసిన బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మెదక్ జిల్లాలోని ఉత్తమ సర్పంచిగా ప్రజల ఆశీర్వాదాలతో ఉత్తమ అవార్డు అందుకున్నారు. ప్రజల ఆశీర్వాదాలతోనే అభివృద్ధి పనులు చేశాడూ.... తన పై నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన చందాయిపేట గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ 13/3/2025 రోజున 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వివాహ వార్షికోత్సవ సందర్భంగా పెళ్లి రోజు శుభ్షాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలకు అధికారులకు ధన్యవాదములు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని, నేను చేసిన సేవలను గ్రామ ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని , ఇకముందు జరగబోయే పనుల్లో ఉన్నత పదవులు సాధించాలని, అలాగే నాపై గ్రామ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు గ్రామ ప్రజలు, మహిళలు, అక్క చెల్లెలు, అన్నదమ్ములు, యువకులు, యువజన సంఘాల నాయకులు, అధికారులు, అనాధికారులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని, ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని అక్షాసిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలే కాకుండా చెగుంట మండలం లోని పలు గ్రామాల్లో తోచిన ఆర్థిక సహాయం, బియ్యం, కిరాణ సామాను అందజేసి అండగా నిలిచిన స్వర్ణలత భాగ్యరాజు చేసిన సేవలకు అపూర్వ స్పందన లభించి యువ దంపతులను అభినందించి ఆశీర్వదించారు.

# మార్చి 22న ఖాళీ పోస్టుల భర్తీకి పరీక్షలు నిర్వహణ.....

**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కే.వి. చంద్ర శేఖర్ రావు**

**సి కె న్యూస్ ప్రతినిధి:**మార్చి 22 న జిల్లా న్యాయ సేవాధికారి సంస్థలో ఖాళీ పోస్టుల భర్తీ కోసం పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్ రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఖమ్మంలో గల ఉద్యోగాలకు నోటిఫికేషన్ నెం. 4/2024 ను 13 నవంబర్, 2024 న జారీ చేశామని, దాని ప్రకారం సంబంధిత ఉద్యోగాలకు చైర్మన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో మార్చి 22న ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల నందు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్టేనో/ టైపిస్టు పరీక్ష ఉదయం 9.00 గంటల నుంచి ఉదయం 9.45 వరకు, టైపిస్ట్ కం అసిస్టెంట్ పరీక్ష ఉదయం 10.15 గంటల నుంచి ఉదయం 11.00 గంటల వరకు, జూనియర్ అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 12.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, అభ్యర్థులు https://khammam.dcourts.gov.in వెబ్ సైట్ ద్వారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బడ్జెట్ సమావేశాలా..!?


- కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!?
- అమలు కానీ హామీలను ఎంతో అందంగా వివరించిన గవర్నర్.
- ఏడాదిలో 55వేల ఉద్యోగాలు, దావోస్ పర్యటనలో పెట్టుబడులు అంతా బోగస్.
- రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మభ్యపెడుతున్నారు.
- గవర్నర్ హెూదాను దిగజార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.
- గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం.
- కొత్తగూడెం మాజీ మున్సిపల్ చ్కెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),.మార్చ్ 12,**అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ప్రసంగం బడ్జెట్ సమావేశాలా..!? లేక కాంగ్రెస్ మేనిఫెస్టో మీటింగ్‌లా..!? అన్న అనుమానం కలుగుతోందని, అమలు కానీ హామీలను గవర్నర్ ఎంతో అందంగా వివరించారని, ఏడాదిలో 55వేల ఉద్యోగాలు, దావోస్ పర్యటనలో పెట్టుబడులు అంతా బోగస్ అని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో మభ్యపెడుతున్నారని, గవర్నర్ హెూదాను కాంగ్రెస్ ప్రభుత్వం దిగజార్చిందని, గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం చెందిందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చ్కెర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి విమర్శించారు. బుధవారం నుంచి ప్రారంభమైన బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. గవర్నర్ బడ్జెట్ ప్రసంగంలో కొత్త విషయాలేవీ లేవని, మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలే చెప్పించారని అన్నారు. గత 15 నెలల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా వైఫల్యం చెందిందని, రైతు సమస్యలతో పాటు దేనని ప్రస్తావించలేదని, గవర్నర్‌తో అన్నీ అబద్ధాలే చెప్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్లే రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్నాయని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో కాలయాపన తప్ప హామీలు పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 55వేల ఉద్యోగాలు ఇచ్చిందని గవర్నర్ మాట్లాడారని, సింగరేణిలో సైతం ఉద్యోగాలు కల్పించామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేయడం కాదని,20 సంవత్సరాలు వెనకకు పోతున్నాం అని ఏడాదిన్న కాలంలోనే ప్రజల వ్యతిరేకతను ఇంత మొత్తంలో కూడబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు. ఈ తరం లో ఉన్న వారు కలలో కూడా కాంగ్రెస్ కు ఓటు వేయరు అని వాస్తవాలు మాట్లాడాల్సిన గవర్నర్ చేత కాంగ్రెస్ కరపత్రం చదీవించటం విడ్డూరంగా ఉందని, రాష్ట్ర ప్రజల కష్టాలు, వారి కన్నీళ్లు కనిపించకపోవడం బాధాకరమన్నారు.

# రేఖల రాందాస్ కు మండల నాయకులు ఘన నివాళి.

- హాజరైన వివిధ పార్టీల నాయకులు.
- అభిమానులు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 12.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని.
మాజీ సర్పంచ్ మరియు రిటైర్డ్ టీచర్ రేఖల రాందాస్ గౌడ్ దశదినకర్మ బుధవారం మండల పరిధిలోని టేకులసోమవారం ప్రక్కన ఎంఎంఎస్ ఫంక్షన్ హాల్ లో వారి కుమారులు కలసి ఏర్పాటుచేసిన దశదినకర్మ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు హాజరై రేఖల రాందాస్ గౌడ్ చిత్రపటానికి నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో రేఖల బాలరాజ్ పిఎసిఎస్ చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీటీసీ పలుసం రమేష్ రమేష్ రెడ్డి లక్ష్మీనారాయణ గౌడ్ వివిధ పార్టీల నాయకులు బంధువులు పాల్గొని ఆయన చేసిన సేవా కార్యక్రమాలను స్మరించుకున్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.
- విద్యాశాఖ మంత్రిని నియమించాలి.
- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**ఎస్ఎఫ్ఐ భద్రాచలం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బండారు చందర్రావు భవన్ లో ముఖకరక్తల సమావేశం రవి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ...
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న 6500 కోట్ల రూపాయల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో గురుకులాల మరియు ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని. జిల్లాలో అద్దె భవనాలలో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత వాహన నిర్మించాలని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని డైట్ చార్జీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో ఇతర వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు అయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెరిగేలా చర్యలు తీసుకోవాలని. పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్ప ఆహారం అందించాలని. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించాలని. ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు..
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు.. వెంకట్ కిరణ్ సునీల్ కుమార్ రమేష్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు...

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చ్ 12.** గత యువజన కాంగ్రెస్ ఎన్నికలలో మూడోసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వలిగొండ మండలం అరూరు గ్రామానికి చెందిన వెలిమినేటి సురేష్ గారిని యువజన కాంగ్రెస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఇన్చార్జిగా నియమించినట్లుగా యువజన కాంగ్రెస్ అఖిల భారత అధ్యక్షులు ఉదయభాను చిబ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ఇంచార్జ్ సురభి దివేది,సయ్యద్ ఖలీద్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు నియామక పత్రాన్ని విడుదల చేశారు. వారు మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఇంచార్జి బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి బూతు స్థాయిలో కార్యకర్తలను నాయకులను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరే విధంగా వారధి లాగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేపించడంలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తానని నా మీద పెట్టిన నమ్మకాన్ని నిర్వర్తిస్తానని తెలియజేశారు. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీలో 15 సంవత్సరాల నుండి యువజన కాంగ్రెస్ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకునిగా మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయిలో పార్లమెంట్ స్థాయిల్లో మరియు రాష్ట్రస్థాయిలో పలు పదవులలో పనిచేసిన అనుభవం ఉంది గత 2023 శాసనసభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం ఇన్చార్జిగా మరియు 2024 భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జిగా పనిచేసి ఎన్నికల్లో కీలకపాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలను నాయకులను సమన్వయపరిచి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో హామీలను ఇంటింటి ప్రచార కార్యక్రమమును నడిపించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేశారు. డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో రాష్ట్రంలో రెండవ స్థానంలోకి రావడం జరిగింది అని తెలియజేశారు.

# ఉత్తమ అంగన్వాడీ టీచర్ గా అవార్డు అందుకున్న బల్లెపువసంత.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 12.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామన్నపేట శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వలిగొండ కేంద్రానికి చెందిన బల్లెపు వసంత %ష% రత్నయ్య,ను ఉత్తమ అంగన్వాడి టీచర్ గా శాలువా కప్పి పూలమాలవేసి ఘనంగా సన్మానం చేశారు అనంతరం అంగన్వాడి టీచర్ వసంత మాట్లాడుతూ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం చాలా సంతోషమని నా సన్మానానికి సహకరించిన సిడిపిఓ వెంకటరమణ, అంగన్వాడి సూపర్వైజర్ గోదా ధనమ్మ, అంగన్వాడి టీచర్లకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ వెంకటరమణ , సబిత, శోభ, బాల విజయ, పద్మ, నిర్మల, నాగమణి ,సోమేశ్వరి, ఉపేంద్ర, తదితరు పాల్గొన్నారు


# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక జాతరలు



**సీకే న్యూస్ వేములపల్లి మార్చి 12 :**సాంస్కృతి సంప్రదాయాలకు ప్రతిక జాతరలు అని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ అన్నారు. బుధవారం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా రామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ మాట్లాడుతూ.... ప్రశాంతమైన వాతావరణంలో జాతరను జరుపుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఆలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పుష్పలత, రూరల్ సీఐ పి ఎన్ డి ప్రసాద్, వేములపల్లి ఎస్సై వెంకటేశ్వర్లు,ఆలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ ,పిల్లల సందీప్ ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర నగర్ అసోసియేషన్ నూతన కార్యవర్గంఎన్నిక.

గౌరవ అధ్యక్షులు: వాకిటి అనంత రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 12.**అధ్యక్షులు భీమిడి యాదిరెడ్డి
ఉపాధ్యక్షులు కొవ్వాకుల సాయిలు
ప్రధాన కార్యదర్శి
రచ్చ శ్రీనివాస్
కోశాధికారి మారోజు పోషణాచారి
కార్యవర్గ సభ్యులు
1.బత్తిని పాండు
2.ఎడ్ల నవీన్ రెడ్డి
ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు భీమిడి యాదిరెడ్డి మాట్లాడుతూ నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు కాలనీ వాసులందరికీ పూర్వ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తూ కాలనీ అభివృద్ధికి సహకరిస్తానని, కాలనీ లో ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని, ఈ సందర్భంగా వారు మాట్లాడడం జరిగింది
ఈ కార్యక్రమంలో మారోజు విష్ణుమూర్తి, జెల్ల నందయ్య , చిలుముల మల్లారెడ్డి,కనతాల అశోక్ రెడ్డి,బత్తిని పాండు, మారోజు అనిల్ కుమార్, వేముల వెంకటేష్, కౌకుంట్ల బాల్ రెడ్డి, అర్రూరు నరసింహ తదితరులు పాల్గొన్నారు

# పిల్లల అనాధ శరణాలయాన్ని ఆకస్మిక తనిఖీ.

- నిర్వహించిన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 12,** వినాయకపురం, అశ్వరావుపేట మండలంలో ఉన్న అనాధ పిల్లల ఆశ్రమాన్ని బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. వివిధ కారణాల వలన సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన అనాధ పిల్లలకు ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. న్యాయ మూర్తి అనాధ శరణాలయం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అనాధ శరణాలయంను సజావుగా నిర్వహించాలని అన్నారు. రిజిస్టర్స్ సరిగా ఉండకపోవడం ఆశ్రమం పరిసరాలు సౌచాలయాలు సరిగా లేకపోవడం పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, ధనుష్కోటి పాల్గొన్నారు.

# కంచనపల్లి గ్రామ ప్రజలకు వలిగొండ మండల ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 12.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచన పెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి మరియు గ్రామ శాఖ కమిటీ సభ్యులు కలసి హెూలీ పండుగ సందర్భంగా వలిగొండ మండలం ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు హెూలీ సందర్భంగా అభినందనలు తెలిపినారు, గ్రామ శాఖ అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ,హెూలీ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సోదరాభావంతో సామరస్యంగా ప్రశాంతంగా హెూలీ పండుగ జరుపుకోవాలని మాట్లాడినారు.



# తాటి రామచంద్రం సేవాసమితి ఆధ్వర్యంలో చౌటుప్పల్ లో చలివేంద్రం ప్రారంభం




**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)మార్చి 12:**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటి రామచంద్రం జ్ఞాపకార్థం తాటి రామచంద్రం సేవాసమితి చైర్మన్ తాటి వెంకటేశం సహకారంతో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్ ఆధ్వర్యంలో 12-03-2025 బుధవారం రోజున స్థానిక బస్ స్టేషన్ ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు.వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని ప్రారంభించిన తాటి రామచంద్రం సేవా సమితి చైర్మన్ తాటి వెంకటేశం మాట్లాడుతూ... తాటి రామచంద్రం చేసిన సేవలను కొనసాగిస్తామని తెలిపారు. సేవాసమితి ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలతో భాగస్వామ్యమై వారికి అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, పాశం సంజయ్ బాబు, తిరుపతి రవీందర్, మోగుదాల రమేష్ గౌడ్, బొడిగ బాలకృష్ణగౌడ్, ఎస్.కె. జానీ బాబు, సామాకూర యాదయ్య, ఊదర నరసింహ, దయాకర్ రెడ్డి, పందుల రాజేష్, ఇప్ప వెంకటేశం, వర్కాల రాముగౌడ్, మహమ్మద్ రఫీ, పస్తం గంగరాములు, గోపి యాదవ్, ముత్యాల గణేష్ , చాంద్ పాషా, బొంగు రమేష్, ఆవుల ఏసు, శామకూర రాజయ్య, కంచర్ల జంగయ్య, మాదాని గోపాల్, బత్తుల భద్రం, దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజల గుండెలో నిలిచిన మనుసున్న మహా దంపతులు

**తాజా మాజీ సర్పంచ్ స్వర్ణలత భాగ్యరాజ్**

**మార్చ్ 12 ( సీ కే న్యూస్)**



**చేగుంట** :.ప్రజల కోసం ప్రతిస్పందించే, పరితపించే మనుసున్న ప్రజా ప్రతినిధి తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ దంపతులకు పెళ్లి రోజు సందర్భంగా శతమానం భవతి అని దీవెనలు ప్రముఖులు దీవెనలు అందించి ఆశీర్వదించారు. వివరాల్లోకి వెళ్లితే... మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ ముద్దుబిడ్డ బుడ్డ రామయ్య బుడ్డ బాలవ్వ మనుమడు, బుడ్డ బాలయ్య పోచవ్వ దంపతుల కొడుకు బుడ్డ భాగ్యరాజ్ చందాయిపేట గ్రామంలో అందరితో కలిసి మెలిసి ఉండి తనకు ఉన్న అనుభవంతో గ్రామంలో మంచిచెడులు తెలుసుకున్న భాగ్యరాజ్, సర్పంచ్ ఎన్నికల్లో ఆయన భార్య బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ 2019 వ సంవత్సరంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ గా పోటీ చేయించి గ్రామ ప్రజలు గ్రామ ప్రజల ఆశీర్వాదంతో 951మెజార్టీతో ఘన విజయం సాధించారు. అప్పటినుంచి ప్రజాసేవలో ముందుండి గ్రామమలో నెలకొన్న సమస్యలపై అను నిత్యం అధికారులతో అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథకంలో నడిపించే బాధ్యత తనపై వేసుకున్నారు. నిరుపేదలకు అండగా నిలిచి అభాగ్యులకు ఆదుకున్న అపర చాణక్యుడు. గ్రామంలో నిరుపేదలుగా ఉన్న వారికి నేనున్నానంటూ ఏ ఆపద వచ్చిన ఇంటికి పెద్ద కొడుకు లాగా మనసున్న మారాజు లాగా ఆదుకునే మనస్తత్వం కలిగిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ అని చెప్పుకోవచ్చు. నిరుపేద కుటుంబాల్లో ఆడపిల్లల పెండ్లి లు అయితే ఆడపడుచుల కుటుంబానికి పుస్తె మట్టెలు తన వంతు సహాయంగా ఆర్థిక సాయం అందజేశారు. అంతే గాకుండా మరణించిన వారికీ ఆర్థిక సహయం చేసి అండగా నిలిచి ఆదుకున్న మాస్. గ్రామంలో నిరుపేద కుటుంబంలో ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి దశదిన కర్మకు 50 కేజీల బియ్యం తో పాటు రెండు వేలు రూపాయల ఆర్థిక సాయం, ఇలా ఎందరికో అందజేసిన ఘనత భాగ్యరాజ్ దంపతులకు దక్కింది. ఎవరైనా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారికి కూడా తనకు తోచినంత సహాయం అందించేవారు. మెదక్ జిల్లా ఉత్తమ సర్పంచిగా అవార్డు అందుకొని ఉత్తమ సేవకునిగా నిలిచిన దాన గుణం కలిగిన దాన కర్ణుడు మన స్వర్ణలత భాగ్య రాజు. గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తించిన అధికారులు ప్రజలకు సేవ చేసిన బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మెదక్ జిల్లాలోని ఉత్తమ సర్పంచిగా ప్రజల ఆశీర్వాదాలతో ఉత్తమ అవార్డు అందుకున్నారు. ప్రజల ఆశీర్వాదాలతోనే అభివృద్ధి పనులు చేశాడూ.... తన పై నమ్మకంతో సర్పంచిగా గెలిపించిన చందాయిపేట గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ మాట్లాడుతూ 13/3/2025 రోజున 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వివాహ వార్షికోత్సవ సందర్భంగా పెళ్లి రోజు శుభ్యాంక్షలు తెలిపిన గ్రామ ప్రజలకు అధికారులకు ధన్యవాదములు తెలిపారు. గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని, నేను చేసిన సేవలను గ్రామ ప్రజలు గుర్తించి ఆశీర్వదించాలని , ఇకముందు జరగబోయే పనుల్లో ఉన్నత పదవులు సాధించాలని, అలాగే నాపై గ్రామ ప్రజల ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని అన్నారు. బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు గ్రామ ప్రజలు, మహిళలు, అక్క చెల్లెలు, అన్నదమ్ములు, యువకులు, యువజన సంఘాల నాయకులు, అధికారులు, అనాధికారులు, రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ దంపతులకు నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని, ఇటువంటి పెళ్లి రోజులు ఇంకెన్నో జరుపుకోవాలని అక్షాసిస్తూ పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలే కాకుండా చెగుంట మండలం లోని పలు గ్రామాల్లో తోచిన ఆర్థిక సహాయం, బియ్యం, కిరాణ సామాను అందజేసి అండగా నిలిచిన స్వర్ణలత భాగ్యరాజు చేసిన సేవలకు అపూర్వ స్పందన లభించి యువ దంపతులను అభినందించి ఆశీర్వదించారు.

# డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ.ఈ.టీ) లో విద్యార్థుల నమోదుకు చర్యలు చేపట్టాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ .




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 12,**డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ.ఈ.టీ) లో విద్యార్థుల వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో డీ.ఈ.ఈ.టి యాప్ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ (డీ.ఈ. ఈ.టీ) ను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని, ఇందులో నమోదైతే విద్యార్థులకు ఉన్న నైపుణ్యాల అర్హత ప్రకారం ప్రైవేట్ రంగంలో ఉన్న ఉద్యోగ అవకాశాల వివరాలు తెలుస్తాయని, నిరుద్యోగులకు పరిశ్రమలకు వారధిగా ఇది పనిచేస్తుందని అన్నారు.

ఐ.టి.ఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇతర ఉపాధి కోర్సులు చదివిన విద్యార్థులు డీ.ఈ.ఈ.టి లో రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ప్రభుత్వ %ం% ప్రైవేటు రంగంలో ఉపాధి పొందే అవకాశాలు మెరుగు అవుతాయని అన్నారు.

జిల్లాలో ఉన్న ఐటిఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థుల వివరాలను 15 రోజులలో డీ.ఈ.ఈ.టి లో నమోదయ్యే లా చూడాలని అన్నారు. ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు , ఇతర ఉపాధి కోర్సుల కళాశాలలో, ఎంబీఏ కాలేజి విద్యార్థులు కూడా నమోదు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు.

ప్రైవేట్ రంగంలోనే కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసే నోటిఫికేషన్ లో అర్హత కలిగిన ఉద్యోగాల వివరాలు కూడా విద్యార్థులకు చేరవేసేందుకు డీ.ఈ.ఈ.టీ ఉపయోగపడుతుందని అన్నారు.

ఈ సమావేశంలో ఏపీవో డేవిడ్ రాజు,, పరిశ్రమల శాఖ తిరుపతయ్య జనరల్ మేనేజర్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, డిటిసిపిఓ సత్యనారాయణ, ఆర్టిఓ వెంకటరమణ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని తట్టుకుంటూ పరీక్షల భయాన్ని జయించాలి..



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- చదువుతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుంది....
- పదవ తరగతి ఫలితాలు భవిష్యత్ లక్ష్యాలకు మార్గదర్శకాలు.
- పదవ తరగతి పరీక్షలకు సులువైన పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కలిపించిన జిల్లా కలెక్టర్

**సి కె న్యూస్ ప్రతినిధి:**పదో తరగతి పరీక్ష ఫలితాలు విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు తొలిమెట్టు అని, ఉన్నత విద్య లక్ష్య సాధనకు దిక్సూచిగా నిలుస్తాయాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

స్థానిక పాండురంగాపురం లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కు అందిస్తున్న భోజనం, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, స్కూల్ పరిసరాలను పరిశీలించారు. కొనసాగుతున్న పదవ తరగతి గదులను సందర్శించారు.

కలెక్టర్ టీచర్ గా పలు అంశాలపై విద్యార్థులకు విద్యాబోధన చేశారు. జువాలజీ పాఠ్యాంశాల పై విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. అనంతరం కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా ముచ్చటించారు. విద్యార్థులతో మమేకమై ఎలా చదువుతున్నారు? టీచర్లు పాఠాలు ఎలా చెపుతున్నారు? పాఠ్యాంశాల బోధన పట్ల అవగాహన కలుగుతుందా? మీరు ఎంచుకున్న లక్ష్యాలు ఏమిటి? అని తదితర విషయాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు అందించే నాణ్యమైన విద్యా విధానం, విద్యార్థుల కోసం తయారు చేసినటువంటి ప్రణాళిక, పరీక్షల సమయంలో ధైర్యంగా, ఒత్తిడి లేకుండా ఉండే పలు విషయాలపై కలెక్టర్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి జీవితంలో ఒక గొప్ప లక్ష్యం ఉండాలని, దాని సాధన దిశగా కృషి చేయాలని, మన లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలో ప్రణాళిక తయారు చేసుకొని క్రమ పద్ధతిన ఆ దిశగా పయనించాలని సూచించారు.

పదవ తరగతి ఫలితాలు విద్యార్థుల భవిష్యత్తు యొక్క లక్ష్యాలు సాధించడానికి మార్గదర్శకంగా ఉంటాయన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఎన్ని మార్కులు వస్తాయి అని విద్యార్థులు ఆలోచించకుండా వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవడానికి కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి తర్వాత అనేక ఉన్నత కోర్సులు చేయాలని సూచించారు. నిరంతరం కష్టపడుతూ ఉంటే భవిష్యత్తు మార్గాలు చేరుకోవచ్చని అన్నారు.

విద్యార్థులు ఒక మంచి జీవితం కోసం ప్రేరణ కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నతమైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో పాటు అన్ని రకాల పుస్తకాలు, సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పరీక్షలకు 10 రోజులే సమయం ఉన్నందున కాలాన్ని వృధా చేయవద్దన్నారు. విద్యార్థులు సమన్వయంతో చదువుకోవాలని, వెనుకబడిన విద్యార్థులుకు సహకారం అందించాలన్నారు. జిల్లాలో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ అన్నారు.

ఆనతరం కలెక్టర్, స్కూల్ టీచర్ల లకు విద్యా బోధన, పరీక్షల పట్ల పలు సూచనలు చేశారు. విద్యార్థుల పట్ల ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు మంచి ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు**

**పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**సి కె న్యూస్ ప్రతినిధి**

మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా ప్రణాళిక చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

బుధవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా సందర్శించారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, తోపుడుబండ్లను చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరిగి కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల వ్యాపారులతో కలెక్టర్ ముచ్చటించారు. సమస్యలు ఏమైనా ఉన్నయా, ఇంకా ఏలాంటి వసతులు అవసరం ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని చెప్పారు. లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని అన్నారు. వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను చెప్పారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అధికారులను పంపించి ప్రతిపాదనలు సిద్దం చేయించి, పనులు చేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు.

ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు.



# హాట్ స్పాట్ కేఫ్ (హొటల్) ను ప్రారంభించిన కాంగ్రెస్ యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్....



**సికే న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా 44వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గుడిపూడి జగదీష్ ఆధ్వర్యంలో 44వ డివిజన్ మైనార్టీ కాంగ్రెస్ నాయకురాలు షేక్ చాంద్ బేగం అల్లుడు షేక్ జానీ నూతనంగా ఏర్పాటు చేసుకున్న హాట్ స్పాట్ కేఫ్ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు తనయుడు యువ నాయకులు డా.తుమ్మల యుగంధర్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. అనంతరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా హాట్ స్పాట్ ప్రొప్రైటర్ షేక్ జానీ మరియు వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ లో పాల్గొని ఉపవాసం ఉన్న మైనార్టీ పెద్దలను, సోదరులను అలింగనం చేసుకుని ఒక్కపొద్దు విడిపించిన యువ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్.ఈ కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేటర్స్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, ఎండి ఆశ్రీఫ్ ,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు) బాణాల లక్ష్మణ్, గుడవర్తి శీను, ఎక్స్ మేయర్ పాపలాల్ సిపిఎం పార్టీ నాయకులు షేక్ హుస్సేన్ మరియు 44వ డివిజన్ నాయకులు, మైనారిటీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. గుడిపూడి జగదీష్ మరియు హాట్ స్పాట్ యాజమాన్యం తుమ్మల యుగేందర్ కి మరియు వచ్చిన కార్పోరేటర్స్ అందరికీ గౌరవంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కేఫ్ ను పనులు మొదలుపెట్టిన దగ్గర నుండి ఇవాల్టి దాకా దగ్గరుండి ఇప్పటివరకు అన్ని పనులను చూసుకొని మాకు ఇంత మంచి సెంటర్ లో బిజినెస్ చేసుకోవడానికి కారకులైన మా 44వ డివిజన్ యంగ్ డైనమిక్ లీడర్ గుడిపూడి జగదీష్ కి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా జరిగిన వైసిపి ఆవిర్భావ దినోత్సవం..

**శ్రీకాళహస్తి, మార్చి 12 సి కె న్యూస్ ప్రతినిధి**

వైసిపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తిలో కార్యక్రమం జరిగింది. ఆలయ ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరణ జరిగింది. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చేవరకు జరిగిన కార్యక్రమాలను నాయకులు వివరించారు. పేదల సంక్షేమ కోసం జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు కార్యక్రమాన్ని అమలు చేశారని, అయితే కూటమి ప్రభుత్వం సూపర్ సెక్స్ అమలు చేయడం లేదని విమర్శించారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా పేదలందరికీ సంక్షేమ పథకాలను అమలు చేశారని, అయితే కూటమి ప్రభుత్వంలో పక్షపాతం చూపిస్తున్నారని ఆరోపించారు. పార్టీ ప్రారంభమై 15 సంవత్సరాలు పూర్తి అయిందని, కార్యకర్తల వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి, ఉదయకుమార్, చంద్రశేఖర్, సతీష్, మున్నా, శ్రీనివాసరెడ్డి, హరినాథ నాయుడు తదితరులు పాల్గొన్నారు...

# ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు....





- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ లో మురుగు నీటి పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

సి కె న్యూస్ ప్రతినిధి
ప్రణాళిక ప్రకారం క్రమ పద్ధతిలో ఖమ్మం నగర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

బుధవారం మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ నందు అమృత్ 2.0 పథకంలో భాగంగా 249 కోట్ల 52 లక్షలతో మురుగు నీటి పైప్ లైన్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఖమ్మం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు సంబంధించిన వివరాలను పబ్లిక్ హెల్త్, మునిసిపల్ ఇంజినీరింగ్ ఖమ్మం డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ వి. రంజిత్ వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వరద వచ్చినప్పుడు చూసుకుందాం అని ఆక్రమణలు చేసి నిర్మాణాలు చేసిన ఫలితంగా మున్నేరు వరదలు వచ్చాయని తెలిపారు. గత 100 సంవత్సరాల చరిత్ర చూసినా మున్నేరు నది అంత భారీ వరదలు రాలేదని అన్నారు. వరదల సమయంలో ప్రాణ నష్టం కల్గకుండా ప్రజలను కాపాడారని, వరదల తర్వాత ప్రతి ఇంటిని శుభ్రం చేసే వరకు సహాయ, సహకారాలు అందించారని తెలిపారు.

గతంలో వచ్చిన పరిస్థితి మరోసారి ఖమ్మం నగరానికి రాకూడదని, రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కష్టాలు ఉన్నా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. కలెక్టర్ చెప్పిన విధంగా దేశంలో అత్యధికంగా పట్టణీకరణ జరుగుతుందని అన్నారు.

ప్రజల కోరిక మేరకు ప్రశాంతమైన ఖమ్మం నగరం తయారు చేస్తున్నామని, శాంతి భద్రతలు పకడ్బందీగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.

ఖమ్మం నగరంలో ఎక్కడైనా ఆక్రమణలు ఉంటే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ న్యాయబద్ధమైన పద్ధతులలో తొలగించాలని మంత్రి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణలలో ఎక్కడైనా పేదలు ఉంటే వారికి అవసరమైన ఇండ్ల స్థలం, ఇండ్లు, జీవనోపాధికి ప్రభుత్వ పథకాల క్రింద కలెక్టర్ ద్వారా సహాయం అందించాలని అన్నారు.

ఖమ్మం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని, ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేయాలని, వివిధ శాఖలు సమన్వయం చేసుకుంటూ ఇప్పటి నుండైనా ప్లాన్ ప్రకారం అభివృద్ధి జరగాలని అన్నారు. డ్రైనేజీ పనులను చివరి నుండి ప్రారంభించాలని, 9.5 కిలోమీటర్ల మేర డ్రైనేజీ పనులు చేపట్టామని, ప్రతి కిలో మీటర్ కు రెండు, మూడు యంత్రాలు పెట్టి పనులు కొనసాగించాలని మంత్రి ఆదేశించారు.

రాజీవ్ లింకు కెనాల్ ను 18 యంత్రాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేశామని, అదే స్పూర్తితో ఇక్కడ పని చేయాలని, 3 నెలల వ్యవధిలో వర్షాకాలం వచ్చే లోపు 9.5 కిలో మీటర్ల డ్రైనేజీ పనులు పూర్తి కావాలని అన్నారు. ఆక్రమణలను తప్పనిసరిగా తొలగిస్తామని, అవసరమైతే పోలీసుల సహకారం తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. ఖమ్మం నగరంలో ఉన్న అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ప్రజలను సిద్ధం చేయాలని అన్నారు. రోడ్ల పైకి వేస్తున్న ర్యాంపులను కూడా పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. రైల్వే స్టేషన్, పొట్టి శ్రీరాములు రోడ్డు వెడల్పు చేయాలని ప్రజలు కోరుతున్నారని, ఆర్డిఓ కార్యాలయ రోడ్డు డివైడర్ తొలగిస్తేనే సంతోషించారని అన్నారు.

ప్రజల అవసరాల కోసం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అధికారులను ఎక్కడ ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు గురి చేయవద్దని , పనులలో ఆటంకం కలిగించవద్దని అన్నారు. ప్రభుత్వ భూములలో జెండాలు పాతడం ఆపేయాలని, పేదలకు కలెక్టర్ ద్వారా అర్హత మేరకు భూ పంపిణీ చేస్తామని అన్నారు.

రోడ్డుపై ఏ రకమైన మత ప్రార్థనా మందిరాలు ఉండవద్దని అన్నారు. క్రమపద్ధతిలో అభివృద్ధి చేస్తేనే ప్రజలకు ఉపయోగం ఉంటుందని అన్నారు. ఖమ్మం నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ , ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రికి ప్రతిపాదనలను సమర్పించామని అన్నారు.

మనం ఆరోగ్యంగా ఉండాలంటే మురికి కాలువలు ఉండకూడదని, పట్టణం శుభ్రంగా ఉండాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని కలెక్టర్, మున్సిపల్ కమీషనర్, ప్రభుత్వ యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని మంత్రి తెలిపారు.

ప్రజలు తడి, పొడి చెత్త వేరువేరుగా చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని అన్నారు. ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో ప్రజల మధ్య కష్ట పడితేనే ఫలితం లభిస్తుందని అన్నారు. మనకు ఉన్న పదవులు శాశ్వతం కాదని, మనం చేసిన పని మాత్రమే శాశ్వతంగా మిగిలిపోతుందని మంత్రి తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రపంచంలో వచ్చే మార్పులపై మనం దృష్టి పెట్టాలని, రెండు సంవత్సరాల క్రితం దేశంలో పట్టణీకరణ కారణంగా అర్బన్ జనాభా పెరిగిందని అన్నారు. ఖమ్మం నగర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న మంత్రి తుమ్మలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న వసతులను ఉపయోగిస్తూ ఖమ్మం నగరంలో త్రాగునీరు వస్తుందా, పారిశుద్ధ్య పనులు రెగ్యులర్ గా జరుగుతున్నాయా, ప్రజల కష్టాలను తీర్చేందుకు అధికారులు ఫీల్డ్ లెవల్లో ఉన్నారా లేదా అని మంత్రి నిరంతరం సమీక్షిస్తూనే ఉంటారని కలెక్టర్ తెలిపారు. దూర దృష్టితో పనిచేస్తేనే ప్రభుత్వ యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు పేరు వస్తుందని అన్నారు. వరదల సమయంలో ప్రజలను కాపాడేందుకు పగలు, రాత్రి కష్టం చేశామని, రెండు రోజులలో నష్ట పరిహారం కూడా అందించామని అన్నారు.

రాబోయే రోజులలో వరదలు వచ్చినప్పుడు నష్టాన్ని, వరద ప్రభావాన్ని తగ్గించేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. ఢిల్లీ, ముంబై వంటి పెద్ద పట్టణాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉందని, ఖమ్మం లాంటి చిన్న నగరానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వచ్చిందంటే మంత్రి కృషి ఎంతో ఉందని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వల్ల ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగవుతాయని, ఆసుపత్రి బిల్లులు తగ్గుతాయని అన్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా వేగవంతంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని, కొంతకాలం మనకు కష్టం ఉన్నా భవిష్యత్తు తరాలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తో బాగు పడతాయని తెలిపారు.

కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా ఉన్న విధంగా భవిష్యత్తులో ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం ద్వారా దేశంలోనే పెద్ద నగరాలతో మన ఖమ్మం పోటీ పడుతుందని అన్నారు.

కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ, డ్రైనేజీ, త్రాగునీరు, విద్య, పర్యాటకంగా అన్ని రకాలుగా ఖమ్మం నగరం అభివృద్ధి చెందాలని మంత్రి తుమ్మల పనులు చేస్తున్నారని అన్నారు. గతంలో వరదల వల్ల వచ్చిన దుస్థితులు మరోసారి రాకుండా కాలువ పునరుద్ధరణ పనులు చేపట్టామని అన్నారు. రఘునాథపాలెం మండలంలో రైతులకు సాగునీరు అందించేందుకు మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేసి ఉగాది నాటికి పనులు పూర్తి చేసేలా మంత్రి తుమ్మల పర్యవేక్షిస్తున్నారని అన్నారు.

కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ గత సంవత్సర కాలంలోనే ఖమ్మం నగర అభివృద్ధికి కోట్ల రూపాయలను మంత్రి తుమ్మల మంజూరు చేయించారని, రాష్ట్ర ప్రభుత్వం నుంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సాధించడం జరిగిందని అన్నారు. కృష్ణా, గోదావరి నదులను సీతారామ ప్రాజెక్టు ద్వారా లింక్ చేసి ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందించిన భగీరథుడు తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. పూణే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంతో పారిశుధ్యం మెరుగు పడిందని అన్నారు. ప్రజల సహకారంతో పూణే కంటే మెరుగ్గా ఖమ్మం నగరాన్ని అందంగా తయారు చేస్తామని అన్నారు.

కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఖమ్మంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇందులో తొమ్మిదిన్నర కిలో మీటర్ల మేర అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, పైప్ లైన్, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను 250 కోట్లతో నిర్మిస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంలో భాగంగా ఆక్రమణలను తొలగింపుకు సర్వే చేస్తున్నామని, ఆక్రమణల తొలగింపులో ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ రవికుమార్, కార్పొరేటర్లు చావా నారాయణ రావు, కమర్తపు మురళీ, ఆళ్ల నిరోష, ఇతర కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పార్కులో సమస్యలు తిష్ట...

- అపరిశుభ్ర వాతావరణం...
- ఇబ్బంది పడుతున్న ప్రజలు...
- ప్రవేశ ద్వారం ఆక్రమణ...
- మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం...





శ్రీకాళహస్తి, మార్చి 12 సి కె న్యూస్ ప్రతినిధి ఉదయం, సాయంత్రం, సెలవు రోజుల్లో సేద తీరడానికి శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్లో పార్కు ఉంది. మున్సిపాలిటీ ఆధ్వర్యంలోని ఈ పార్కు నిర్వహణ సక్రమంగా లేదు. పర్యవేక్షణ లేక పోవడంతో పార్కుకు వస్తున్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సుమారు లక్ష మంది జనాభాకు ఉన్న ఏకైక పార్కు. పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాట్లు కూడా ఉన్నాయి. అయినా అధికారులు నిర్లక్ష్యం చూపిస్తున్నారు. సాయంత్రం వేళల్లో కొన్నిచోట్ల విద్యుత్ దీపాలు వెలగడం లేదు. దీంతో ప్రజలు అటువైపు వెళ్లడానికి భయ పడుతున్నారు. అపరిశుభ్ర వాతావరణం ఉండడంతో వాకింగ్ చేయడానికి అవస్థ పడుతున్నారు. శ్రీకాళహస్తి తిరుపతి ప్రధాన రోడ్డుకు సమీపంలో ఉండడంతో ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ చేయడానికి కొంత ఖాళీ ప్రదేశం ఉంది. అయితే ఈ స్థలంను కొందరు చిరు వ్యాపారులు ఆక్రమించుకున్నారు. దీంతో ప్రధాన ద్వారం వద్ద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలను పార్కింగ్ చేయడానికి స్థలం లేక అవస్తలు పడుతున్నారు. ఆదివారం సెలవు రోజుల్లో రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయితే మున్సిపాలిటీ అందుకు తగినఏర్పాట్లు చేయడం లేదు. ఉదయం, సాయంత్రం వేళల్లో వాకింగ్ చేయడానికి స్థానికులకు ఈ పార్కు అనుకూలంగా ఉంది. అయితే నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకుని పార్క్ నిర్వహణ పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు...

# ప్రకాశం జిల్లా యువతకు ఉచిత శిక్షణ.!



ఒంగోలు మార్చి 12 సి కె న్యూస్ ప్రతినిధి:ఒంగోలులోని రూడ్సెట్ సంస్థలో గురువారం నుంచి 30 రోజులపాటు, హౌస్ వైరింగ్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని వారు అర్హులు. ఆధార్, రేషన్ కార్డ్ కలిగి ఉండాలని శిక్షణ కాలంలో భోజనం, వసతి ఉచితంగా కల్పిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఒంగోలులోని దామచ్ల సక్కుబాయయ్య మహిళా కళాశాల గేటు వద్ద గల రూడ్సెట్ సంస్థను సంప్రదించాలన్నారు.

# వెబ్ ల్యాండ్ కరెక్షన్ పై దృష్టి పెట్టండి... నాణ్యతతో పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్

చిత్తూరు, మార్చి 12 సి కె న్యూస్ ప్రతినిధి::వెబ్ ల్యాండ్ కరెక్షన్ పై దృష్టి పెట్టాలని మరియు నాణ్యతతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

బుధవారం మధ్యాహ్నం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీతో కలిసి సర్వే శాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎక్కువగా రెవిన్యూ సంబంధిత అంశాలే అర్జీలుగా వస్తాయని,సర్వేకు సంబంధించిన సమస్యలు కూడా ఎక్కువగా వస్తున్నాయని క్షేత్రస్థాయిలో వీఆర్వోలు ,సర్వేయర్లు బాధ్యతాయుతంగా పనిచేయడం ద్వారా సమస్యల పరిష్కారం త్వరగా జరుగుతుందన్నారు.

ఈ నెలాఖరులోపు వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ అన్ని పూర్తి చేయాలని తెలిపారు. వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ లో సంబంధిత రికార్డులను పరిశీలించి క్షేత్రస్థాయిలో అనుభవంలో ఉన్న వారి వివరాలు అన్ని పరిశీలించిన పిదప కరెక్షన్స్ పూర్తి చేయాలన్నారు.

వీఆర్వోలు సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పనిచేస్తూ వారి పరిధిలో గల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో భాగంగా నోషనల్ ఖాతా రెగ్యులరైజేషన్, మ్యూట్షన్ సంబంధిత సర్వే అంశాలకు సంబంధించి మండలాల వారీగా కలెక్టర్, జెసి సమీక్షించారు.

ఈ సమావేశంలో సర్వే శాఖ ఏడి జయరాజ్, జిల్లా నోడల్ ఆఫీసర్ గణేష్,అన్ని మండలాల విఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ పంట ఉత్పత్తుల స్టాల్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

- రైతులను వాణిజ్య పంటల సాగు వైపుకు మరల్చండి
- పంట ఎంపిక, మార్కెటింగ్ పై గ్రామ స్థాయిలో మండల అగ్రికల్చర్, హార్టి కల్చర్ అసిస్టెంట్ లు రైతులకు అవగాహన పెంచండి
- గ్రామాలలో నిరుపేద, పేద కుటుంబాల రైతుల మెరుగైన జీవనోపాధుల కల్పనకు ప్రణాళికలు రూపొందించండి
- ఖరీఫ్ -2025 కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయండి
- జిల్లా కలెక్టర్




చిత్తూరు, మార్చి 12 సి కె న్యూస్ ప్రతినిధి
జిల్లాలో వరి, చెరకు, మామిడి పంటతో పాటు లాభసాటి వాణిజ్య పంటలు సాగు వైపు రైతుల దృష్టి మరల్చాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.

బుధవారం జిల్లా సచివాలయం లోని సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యాన శాఖల సమన్వయంతో ఖరీఫ్– 2025 కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రకృతి వ్యవసాయం పంట ఉత్పత్తుల స్టాల్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు వరి, చెరకు, మామిడి మొదలగు పంటల పై ఆధారపడి ఉన్నారని, చాలా కాలం నుండి ఒకటే రకమైన పంటను పండిస్తున్నారన్నారు. దీని ద్వారా పంట దిగుబడి తగ్గి నష్టపోతున్నారన్నారు. పంట మార్పిడి విధానం, బహుళ పంటల సాగు, మార్కెటింగ్ సౌకర్యం, నాణ్యమైన విత్తనాల సరఫరా, భూసారం, ప్రభుత్వ పథకాలు తదితర అంశాల పై గ్రామ స్థాయిలో మండల అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని, రైతుల నుండి సలహాలు, సూచనలు స్వీకరించాలన్నారు. వ్యవసాయ, ఉద్యాన శాఖలు ఖరీఫ్ –2025 కార్యాచరణ పై ప్రణాళికలు రూపొందించి ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను రైతులకు వివరించి ప్రకృతి వ్యవసాయం వైపు ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో 2024–25 సంవత్సరంలో ఇప్పటి వరకు 37,861 మంది రైతులచే 41,127 ఎకరాల ప్రకృతి వ్యవసాయ సాగు సాధించామన్నారు. జిల్లాలో ప్రధానంగా పండిస్తున్న వరి, చెరకు, మామిడి పంటలతో పాటు అరటి, బొప్పాయి, పనస వంటి వాణిజ్య పంట సాగు వైపు రైతుల ఆలోచన మార్చే విధంగా కార్యాచరణ ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. గ్రామాలలో నిరుపేద, పేద కుటుంబాల రైతుల మెరుగైన జీవనోపాధుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఉద్యాన పంటల సాగు, లాభాలను రైతులకు వివరించి గ్రామాలలో కొంత శాతం ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలని, ప్రారంభ దశలో ఆశించినంత దిగుబడి, లాభాలు రాకపోయినా భవిష్యత్తులో అధిక దిగుబడి, లాభాలను రైతులు చూడవచ్చన్నారు. దిగుబడి, మార్కెటింగ్ ఆశాజనకంగా ఉంటే అధిక శాతం రైతులు వాణిజ్య పంటల సాగు వైపు మొగ్గు చూపుతారన్నారు. పంట సాగు పద్ధతులలో మెళకువలు నేర్పి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి సహకరించాలన్నారు. గ్రామాలలో ఎస్ హెచ్ జి లలో చాలా వరకు రైతులు ఉన్నారని, ప్రభుత్వం అందిస్తున్న ఋణాలను నాణ్యమైన విత్తనాల కొనుగోలు, వ్యవసాయ యాంత్రీకరణ, వ్యవసాయ కూలీలకు వాడుకునేలా ఎంఏఓ, ఎంహెచ్ఓ లు అవగాహన కల్పించాలన్నారు. బిందు, తుంపర సేద్యం విధానం ద్వారా జిల్లాలో మెరుగైన ఫలితాలు వస్తున్నాయని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళికృష్ణ, జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, రైతులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



రుహానీ శర్మ దుస్తులు ఒక సంపూర్ణ షోస్టాపర్

# రాజాసాబ్ : నేను దెయ్యం కాదు, కానీ భయపడతారు!



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ సినిమాపై అంచనాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఏప్రిల్‌లో విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడ్డా కూడా అంచనాలు మాత్రం తగ్గడం లేదు. అంచనాలు పెంచడం కోసం, వీఎఫ్ఎక్స్ వర్క్‌ను మరింతగా క్వాలిటీగా తీసుకు రావడం కోసం దర్శకుడు మారుతి టైం తీసుకుంటున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం పక్కన పెడితే సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న నిధి అగర్వాల్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రాజాసాబ్ సినిమాపై అంచనాలు పెంచుతూనే తన పాత్రను గురించి నిధి చెప్పుకొచ్చింది. తప్పకుండా ఇది ఒక మంచి సినిమాగా నిలుస్తుంది అనే నమ్మకంను ఆమె వ్యక్తం చేసింది.పాన్ ఇండియా రేంజ్‌లో రాజాసాబ్ సినిమాను విడుదల చేయబోతున్నారు. హిందీలో భూషన్ కుమార్ భారీగా విడుదల చేసేందుకు గాను సిద్ధంగా ఉన్నారని సమాచారం అందుతోంది. ఈ హర్రర్ కామెడీ సినిమాలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదటగా మాళవిక మోహనన్ పాత్ర గురించి ప్రముఖంగా చర్చ జరిగింది. తాజాగా ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ చేసిన వ్యాఖ్యలతో అంచనాలు అటువైపు షిఫ్ట్ అవుతున్నాయి. నిధి అగర్వాల్ మాట్లాడుతూ... అంతా భావిస్తున్నట్లుగానే ఇది ఒక మంచి హర్రర్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ఉంటుంది. సినిమా ప్రారంభం నుంచి చివరి వరకు ఆసక్తికర సన్నివేశాలతో సాగుతుంది అని చెప్పుకొచ్చింది.నిధి ఇంకా మాట్లాడుతూ... రాజా సాబ్ సెట్ అద్భుతంగా ఉంటుంది. నేను ఇప్పటి వరకు ఇలాంటి ఒక అహ్లాదకరమైన వాతావరణం ఉన్న సెట్‌ను చూడలేదు. ప్రభాస్ గారితో వర్క్ చేయడం అనేది జీవితం మొత్తానికి సరిపోయే అనుభవాలను, అనుభూతిని ఇస్తుంది. ఆయన ఒక అద్భుతమైన వ్యక్తి. ఆయన చాలా స్వీట్ పర్సన్ అని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది. ఈ సినిమాలో తాను దెయ్యంగా కనిపించబోతున్నట్లు కొందరు భావిస్తున్నారు. తాను ఈ సినిమాలో దెయ్యం గా కనిపించబోవడం లేదు. అయితే తన పాత్ర కాస్త భయంకరంగా మాత్రం ఉంటుందని, తన పాత్ర సినిమాను చూసే ప్రేక్షకులను భయపెడుతుందని నిధి అగర్వాల్ చెప్పుకొచ్చింది.గ్లామర్ పాత్రకు భిన్నంగా ఉండటంతో పాటు ప్రభాస్ మార్క్ సినిమా ఇది కావడంతో అందుకు తగ్గట్లుగానే డీసెంట్‌గా ఉంటుంది అంటూ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది. నిధి అగర్వాల్ మరో వైపు పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరి హర వీరమల్లు సినిమాలోనూ నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ పోస్టర్‌లో నిధి అగర్వాల్ చాలా అందంగా కనిపించింది అంటూ కామెంట్స్ వచ్చాయి. అయితే రాజాసాబ్ సినిమాలోని నిధి అగర్వాల్ లుక్ మాత్రం ఇంకా రివీల్ కాలేదు. త్వరలోనే రాజాసాబ్ తన హీరోయిన్స్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తాడేమో చూడాలి. ఈ రెండు సినిమాలు కాకుండా తమిళ్ స్టార్ హీరో సూర్యతో నిధి అగర్వాల్ నటించబోతుంది అనే వార్తలు వస్తున్నాయి.

# వాళ్ల స్ఫూర్తితోనే కియారా జర్నీ!

పెళ్లైన భామలకు..తల్లైన అమ్మలకు ఎంతటి డిమాండ్ ఉందో? చెప్పాల్సిన పనిలేదు. రెట్టింపు పారితోషికం అందుకుంటూ ఇండస్ట్రీలో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో గర్భం దాల్చినా షూటింగ్ లకు అడ్డం కాదంటూ చిత్రీకరణల్లో యధావిధిగా



పాల్గొంటున్నారు. దీపికా పదుకొణే, అలియాభట్ గర్భం దాల్చిన తర్వాత షూటింగ్ ల్లో పాల్గొన్న సంగతి తెలిసిందే. అలాగే రిలీజ్ సమయంలో ప్రచార కార్యక్రమాలకు హాజరయ్యారు.ఈ క్రమంలో కొన్ని రకాల ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించారు. తాజాగా కియారా అద్వాణీ కూడా అదే మార్గంలో కొనసాగుతుంది. ఇటీవలే కియారా గర్భందాల్చిన విషయాన్ని అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం కియారా రెండు సినిమాల షూటింగ్ లు పూర్తి చేయాల్సి ఉంది. బాలీవుడ్ లో %-%వార్ 2%-% లో, కన్నడలో %-%టాక్సిక్%-% చిత్రంలోనూ నటిస్తోంది. రెండు ఆన్ సెట్స్ లో ఉన్నాయి.రెండు సినిమాల షూటింగ్ లు కూడా సవాల్ తో కూడుకున్నవే. రెండు భారీ యాక్షన్ చిత్రాలు కావడంతో? కియారా పై కూడా స్టంట్స్ చేయాల్సి వస్తోంది.

అలాగని కియారా రిలాక్స్ అవ్వలేదు. గర్భం దాల్చిన తగిన జాగ్రత్తలు తీసుకుని షూటింగ్ లో పాల్గొంటుంది. దీపికా పదుకొణే %-%కల్కి 2898%-% కోసం, అలియాభట్ ఓ హాలీవుడ్ లో యాక్షన్ సన్నివేశాల కోసం ఇలాగే చిత్రీకరణలో పాల్గొంది.అదే తరహాలో కియారా కూడా సెట్స్ కి హాజరవుతుంది. అయితే యూనిట్ కూడా ఆమెకు అవసరమైన అన్ని వసుతులు కల్పిస్తుంది. సెట్స్ లో డాక్టర్, అంబులెన్స్, ఎమర్జెన్సీ చికిత్సకు అవసరమైన సరంజామా అంతా సిద్దం చేసి పెడుతుంది. సెట్స్ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల చర్యలు ఆయా యూనిట్లు తీసుకుంటున్నాయి.

# ఎన్టీఆర్, అల్లు అర్జున్.. ఒకటే రూట్ ఎంచుకున్నారుగా..?



టాలీవుడ్ స్టార్ హీరోలు పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకోవడం వల్ల వెళ్లతో సినిమా చేయాలని మిగతా డైరెక్టర్స్ పోటీ పడుతున్నారు. ముఖ్యంగా కోలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ తెలుగు హీరోల పాన్ ఇండియా క్రేజ్ చూసి సినిమాలు సెట్ చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇద్దరు తెలుగు స్టార్స్ తమ నెక్స్ట్ సినిమాలు తమిళ దర్శకులతో సెట్ చేసుకున్నారు. ఆ డైరెక్టర్స్ తో సినిమా చేయడం ఆ స్టార్ ఫ్యాన్స్ కి కూడా సూపర్ జోష్ ఇస్తుంది. ఇంతకీ తమిళ డైరెక్టర్స్ తో చేస్తున్న తెలుగు స్టార్స్ ఎవరన్నది చూస్తే అది ఒకరు ఎన్టీఆర్ మరొకరు అల్లు అర్జున్ అని తెలుస్తుంది.పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీతో సినిమా చేస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతుంది. ఈ సినిమాను పాన్ ఇండియా లెవెల్ లో భారీ రేంజ్ లో తెరకెక్కించబోతున్నట్టు తెలుస్తుంది. అల్లు అర్జున్ అట్లీ కాంబో కొన్నాళ్లుగా చర్చల్లో ఉంది.

ఐతే పుష్ప 2 తో అల్లు అర్జున్ నేషనల్ లెవెల్ లో క్రేజ్ తెచ్చుకోగా ఇదే కరెక్ట్ టైం అనుకుని వీరి కలయికలో సినిమా చేస్తున్నారు.ఇక మరోపక్క ఎన్టీఆర్ కూడా వార్ 2 ని పూర్తి చేసి ఈమధ్యనే ప్రశాంత్ నీల్ సినిమాను మొదలు పెట్టాడు. డ్రాగన్ గా రాబోతున్న ఈ సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి.

ఐతే డ్రాగన్ తర్వాత కోలీవుడ్ డైరెక్టర్ నెల్సన్ తో సినిమా ఫిక్స్ చేసుకున్నాడు తారక్. ఈ సినిమా గురించి అఫీషియల్ అనౌన్స్ మెంట్ రాలేదు కానీ సితార బ్యానర్ లో ఈ సినిమా రాబోతుందని కాంబో సినిమా పక్కా అనేస్తున్నారు. ఐతే ప్రశాంత్ నీల్ సినిమా పూర్తి చేశాక నెల్సన్ సినిమా ఉంటుందని తెలుస్తుంది.ఎన్టీఆర్ కోసం నెల్సన్, అల్లు అర్జున్ కోసం అట్లీ ఈ ఇద్దరు కూడా తమ కెరీర్ బెస్ట్ సినిమాగా ఈ మూవీ నిలిచేలా చేయాలని ప్రయత్నిస్తున్నారు. నెల్సన్ దిలీప్ కుమార్ ప్రస్తుతం రజినీకాంత్ తో జైలర్ 2 చేస్తున్నాడు. ఐతే ఆ సినిమా పూర్తి చేయకముందే ఎన్టీఆర్ తో కథా చర్చలు ఉండేలా చూస్తున్నారట. మరి ఈ కాంబో సినిమాలు ఎలాంటి కథలతో వస్తున్నాయి.. బాక్సాఫీస్ పై ఎలాంటి హంగామా చేస్తాయన్నది చూడాలి. ఐతే ఈ కొత్త కాంబినేషన్స్ పై ఫ్యాన్స్ మాత్రం అంచనాలు నెక్స్ట్ లెవెల్ లో ఉన్నాయి.



ఈ చిక్ ఎన్సెంబుల్ లో చైత్ర జె ఆచార్ స్టన్స్